కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 14, ఆగస్టు 2026 | 16 పేజీలు



16లో

ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ల

నూతన పెన్షన్ల కోసం ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి..

దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల పంపిణీ పై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.



చరిత్రకు సాక్ష్యం..

శిల్పకళకు నిలయం

శ్రావణంలో భక్తులతో కళకళలాడుతున్న రామగిరి

ఖిల్లాశిల్పకళా వైభవం.. ఆధ్యాత్మిక పరిమళం

నాటి రాజుల కోట.. నేటి పర్యాటక ఆకర్షణ

చరిత్ర చెబుతున్న రాతికట్టడాలు.. భక్తిని చాటుతున్న ఆనవాళ్లు

కాకతీయుల కళావైభవానికి నిలువెత్తు నిదర్శనం

ఏటా ఏటా పెరుగుతున్న భక్తుల సందడి



రామగిరి ప్రభాతవార్త : దుర్గం అద్భుత కళా సంపదకు నిలువెత్తు నిదర్శనం నాటి శిల్పుల నైపుణ్యానికి తార్కాణం ఆహ్లాదపరిచే ప్రకృతి రమణీయ దృశ్యాలు ఓవైపు ఉల్లాసాన్ని పంచే సెలయేటి గలగలలు అబ్బురపరిచే కళాఖండాలు మరోవైపు రాజుల ఏలుబడిలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లా ప్రాచీన కళావైభవాన్ని చాటుతూ నేటికీ పర్యాటకులను అలరిస్తూ విరాజిల్లుతోంది కాకతీయుల కాలం శిల్ప కళాపోషణకు పెట్టింది పేరుగా ఉండేది వీరి పాలనలో నే రామగిరి దుర్గం పై అపురూప కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది

రైతులకు ఎరువుల పంపిణీలో నూతన విధానం..



2లో

స్టేట్ యూరియా బుకింగ్ విధానానికి స్వస్తి

ఈనెల 17 నుండి ప్రత్యేక యాప్ అమలు

ఇకపై ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త: రైతులు తీవ్రంగా ఎదుర్కొంటున్న ఎరువుల సమస్య పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఫ్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా వివిధ రకాల ఎరువులను రైతులకు అందించేందుకు చర్యలు చేపడుతుంది, ఇప్పటికే రాష్ట్రంలోని రంగారెడ్డి, జనగాం, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిద్దిపేట జిల్లాలలో ఈ యాప్ పై నిర్వహించిన మొదటి దఫా పైలెట్ ప్రాజెక్ట్ సత్ఫలితాలు రావడంతో దీన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 20 జిల్లాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది,

రూ.30 వేల లంచం.. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన గిరిదావర్



16లో

16లో

సింగరేణి లాభాల వాటా ఎంత?

గోదావరిఖని,ప్రభాత వార్త: సింగరేణి కార్మికులకు ఈ ఏడాది అందనున్న లాభాల వాటాపై ఉత్కంఠ నెలకొంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంస్థ నికర లాభాలు, కార్మికులకు చెల్లించనున్న లాభాల వాటా శాతంపై యాజమాన్యం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. మార్చి నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగిసినప్పటికీ ఆడిట్ ప్రక్రియ పూర్తికావాల్సి ఉండటంతో తుది లాభాల లెక్కలు వెల్లడించలేదు. దీంతో ఈసారి కార్మికులకు ఎంత మొత్తం దక్కనుందనే చర్చ సింగరేణి ప్రాంతంలో జోరుగా సాగుతోంది.సింగరేణి సంస్థలో లాభాల వాటా చెల్లింపు కార్మికులకు అత్యంత ప్రాధాన్యమైన అంశంగా మారింది. ఏడాది పొడవునా బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్‌బర్డెన్ తొలగింపు, గనుల నిర్వహణలో పనిచేసే కార్మికులకు సంస్థ సాధించే లాభాల్లో వాటా అందుతోంది. సాధారణంగా దసరా పండుగకు ముందు లాభాల వాటాను ప్రకటించి కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ఆనవాయితీగా వస్తోంది.

40 శాతం కోసం కార్మికుల పట్టు.. దసరా నాటికి చెల్లింపుపై ఆశలు

గతేడాది 34 శాతం లాభాల వాటా.. ఈసారి పెంచాలని డిమాండ్

లాభాలపై యాజమాన్యం ప్రకటన కోసం ఎదురుచూపు

2లో



ప్రభాతవార్తతో ప్రత్యేక ముఖాముఖి

రాజకీయ అనుభవానికి పట్టం

ప్రభాతవార్త

- మెట్‌పల్లి డివిజన్: సుదీర్ఘ రాజకీయ అనుభవం.. తండ్రి, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు రాజకీయ వారసత్వం.. రాజకీయ గురువుల మార్గదర్శకత్వం.. ప్రజలతో మమేకమై పనిచేసే తత్వం.. ఇవన్నీ కలగలిపి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు జువ్వాడి నర్సింగరావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏపీఐఐసీ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కాంగ్రెస్ పార్టీతో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన నర్సింగరావు.. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కోరుట్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారు.

సీఎం నమ్మకానికి నర్సింగరావు ప్రతిరూపం

తండ్రి వారసత్వం.. సొంత రాజకీయ బలం

పెద్దల ఆశీస్సులు.. పార్టీకి అంకితభావం

అనుభవానికి గుర్తింపు.. నమ్మకానికి బాధ్యత

రాజకీయ ప్రస్థానంలో మరో మలుపు

పార్టీ కోసం శ్రమ.. పదవితో గుర్తింపు

కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు

2లో

రాజకీయ అనుభవానికి పట్టం

సీఎం నమ్మకానికి నర్సింగరావు ప్రతిరూపం

తండ్రి వారసత్వం.. సొంత రాజకీయ బలం

కొత్త బాధ్యతపెద్దల ఆశీస్సులు.. పార్టీకి అంకితభావం

అనుభవానికి గుర్తింపు.. నమ్మకానికి బాధ్యత

రాజకీయ ప్రస్థానంలో మరో మలుపు

పార్టీ కోసం శ్రమ.. పదవితో గుర్తింపు

వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు

ప్రభాతవార్తతో ప్రత్యేక ముఖాముఖి

ప్రభాతవార్త - మెట్‌పల్లి డివిజన్: సుదీర్ఘ రాజకీయ అనుభవం.. తండ్రి, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు రాజకీయ వారసత్వం.. రాజకీయ గురువుల మార్గదర్శకత్వం.. ప్రజలతో మమేకమై పనిచేసే తత్వం.. ఇవన్నీ కలగలిపి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు జువ్వాడి నర్సింగరావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏపీఐఐసీ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కాంగ్రెస్ పార్టీతో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన నర్సింగరావు.. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారు. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికలతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమించారు. పార్టీ కోసం నర్సింగరావు చేసిన కృషిని, ఆయన రాజకీయ అనుభవాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆయనపై నమ్మకంతో వెలమ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జువ్వాడి నర్సింగరావుతో ‘ప్రభాతవార్త’ ప్రత్యేక ముఖాముఖి నిర్వహించింది.



సీఎం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అంకితభావంతో పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్పొరేషన్ చైర్మన్‌గా తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలోని వెలమ సామాజిక వర్గ ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

వెలమ ప్రజల అభ్యున్నతికి కృషి

వెలమ సామాజిక వర్గానికి చెందిన ప్రజల అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని నర్సింగరావు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన వంటి రంగాల్లో యువత, మహిళలు, నిరుపేద కుటుంబాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ అవకాశాలను చేరువ చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని జువ్వాడి నర్సింగరావు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు, ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలతో పాటు మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర ప్రజా అవసరాలకు సంబంధించిన పనులకు వివిధ శాఖల మంత్రులు, అధికారుల సహకారంతో నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు.

సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరాలి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తానని నర్సింగరావు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా పనిచేస్తానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. తండ్రి రాజకీయ అనుభవం నాకు బలంమాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు తన రాజకీయ జీవితానికి ప్రధాన స్ఫూర్తి అని నర్సింగరావు తెలిపారు. తండ్రి సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజలతో మమేకమై పనిచేసే విధానం తనకు ఎంతో నేర్పిందన్నారు. తండ్రి ఇచ్చిన సూచనలు, ఆశీస్సులు తన రాజకీయ ప్రస్థానంలో కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. అదే విధంగా తన రాజకీయ గురువుల మార్గదర్శకత్వం కూడా తన ఎదుగుదలకు దోహదపడిందన్నారు.

ప్రజాసేవే రాజకీయ ప్రస్థానానికి బలం:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వరకు తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయని నర్సింగరావు తెలిపారు. పదవులు తనకు అలంకారం కాదని, ప్రజలకు సేవ చేసేందుకు లభించిన అవకాశాలు గా భావిస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వెలమ కార్పొరేషన్ అభివృద్ధితో పాటు కోరుట్ల నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని జువ్వాడి నర్సింగరావు స్పష్టం చేశారు. పార్టీ కోసం చేసిన కృషికి గుర్తింపు.. తండ్రి రాజకీయ వారసత్వానికి కొనసాగింపు.. సీఎం రేవంత్ రెడ్డి నమ్మకానికి ప్రతీకగా లభించిన బాధ్యత.. ఇవన్నీ కలగలిపి జువ్వాడి నర్సింగరావు రాజకీయ ప్రస్థానంలో మరో కీలక మలుపుగా వెలమ కార్పొరేషన్ చైర్మన్ పదవి నిలిచింది.

రైతులకు ఎరువుల పంపిణీలో నూతన విధానం

స్టేట్ యూరియా బుకింగ్ విధానానికి స్వస్తి

ఈనెల 17 నుండి కేంద్రం ప్రత్యేక యాప్ అమలు

ఇకపై ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త: రైతులు తీవ్రంగా ఎదుర్కొంటున్న ఎరువుల సమస్య పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఫ్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా వివిధ రకాల ఎరువులను రైతులకు అందించేందుకు చర్యలు చేపడుతుంది, ఇప్పటికే రాష్ట్రంలోని రంగారెడ్డి, జనగాం, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిద్దిపేట జిల్లాలలో ఈ యాప్ పై నిర్వహించిన మొదటి దఫా పైలెట్ ప్రాజెక్ట్ సత్ఫలితాలు రావడంతో దీన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 20 జిల్లాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, నూతన యాప్ విధానం వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో, సమీపంలోని డీలర్ వద్ద ఎరువులు పొందుటకు అవకాశం ఏర్పడుతుంది, ఈ మేరకు రెండవ దఫాలో మహా బూబ్ నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి ,సిరిసిల్ల జిల్లాలలో అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది, కొత్త విధానం వల్ల రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకుగాను ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి, రైతులకు ఎరువులు పారదర్శకంగా అవసరానికి అనుగుణంగా సులభతరం గా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ డిజిటల్ విధానం ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందుబాటులోకి తీసుకురా నుంది, దీనిపై ఇప్పటికే వ్యవసాయ శాఖ రైతులకు యాప్ విధానం పై అధికారులకు సూచనలను శిక్షణను అందించింది, కొత్త విధానం అమలు పకడ్బందీగా చేపట్టేందుకు గాను వ్యవసాయ అధికారులు సమగ్ర ఏర్పాట్లను చేస్తున్నారు, ఈ మేరకు ఇప్పటివరకు అమలులో ఉన్న విధానానికి భిన్నంగా రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే యాప్ లో వివరాలు నమోదు చేసుకొని ఎరువులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది, రైతు వివరాలు, సాగు భూమి, పంట వివరాలు, అవసరమైన ఎరువుల సమాచా రం ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియ జరుగుతుంది. దీనివల్ల రైతులకు అవసరమైన ఎరువుల ప్రణాళిక మరింత సమర్థవంతంగా రూపొందిం చబడటంతో పాటు పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుంది.

రైతులకు కలిగే ప్రయోజనాలు

ఈ నూతన విధానం ద్వారా రైతుల వివరాలు, సాగు భూమి, సాగు పంట ఆధారంగా ఎరువుల అవసరాన్ని ముందుగానే అంచనా వేయడం సులభమవుతుంది. అలాగే ఎరువుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా సాగేందుకు అవకాశం కలుగుతుంది. రైతులు తమ దరఖాస్తు స్థితిని యాప్ ద్వారా తెలుసుకోవడంతో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా ఎరువులు పొందగలుగుతారు.

రైతులు యాప్ సద్వినియోగం చేసుకోవాలి..

జిల్లా వ్యవసాయ అధికారి వడ్డేపల్లి భాస్కర్



జగిత్యాల జిల్లాలోని రైతులందరూ ఎరువుల అవసరం వచ్చిన తర్వాత కాకుండా, ముందుగానే కొత్తగా అమలు చేస్తున్న ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వడ్డేపల్లి భాస్కర్ కోరారు, ఫార్మర్ ఐడి, ఆధార్, మొబైల్ నంబర్, భూమి వివరాలు సిద్ధంగా ఉంచుకొని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. యాప్ వినియో గంలో ఏవైనా సందేహాలు లేదా నమోదు సంబంధిత ఇబ్బందులు ఎదురైనట్లయితే, సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చన్నారు.

సింగరేణి లాభాల వాటా ఎంత?

మొదటిపేజీ తరువాయి

గతేడాది 34 శాతం

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా అందింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా అదే స్థాయిలో లేదా అంతకంటే ఎక్కువ వాటా వస్తుందని కార్మికులు ఆశిస్తున్నారు. అయితే ఈసారి సంస్థ లాభాలు, ఉత్పత్తి, వ్యయాలు, ఇతర ఆర్థిక అంశాలపై తుది లెక్కలు పూర్తయిన తర్వాతే ఎంత శాతం చెల్లించాలన్న దానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే వివిధ కార్మిక సంఘాలు లాభాల వాటాను 40 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. సంస్థ లాభాల్లో కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని, పెరిగిన నిత్యావసర ధరలు, కుటుంబ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని గతేడాది కంటే అధికంగా వాటా చెల్లించాలని కోరుతున్నాయి.

40 శాతం కోసం డిమాండ్

సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో కార్మికుల పాత్ర కీలకమని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. సంస్థకు లాభాలు వచ్చినప్పుడు వాటిలో కార్మికులకు మరింత ప్రయోజనం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని అంటున్నారు. గతంలో 34 శాతం చెల్లించినందున ఈసారి 40 శాతానికి పెంచడం ద్వారా కార్మిక కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతున్నారు. అయితే లాభాల వాటా శాతం పెంపుపై తుది నిర్ణయం యాజమాన్యం, ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంది. ఆడిట్ పూర్తయి సంస్థకు వచ్చిన వాస్తవ నికర లాభాలు వెల్లడైన తర్వాతే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

దసరా నాటికి తేలేనా?

ప్రతి ఏడాది దసరా పండుగ సింగరేణి కార్మిక కుటుంబాలకు లాభాల వాటా రూపంలో ప్రత్యేక ఆనందాన్ని తీసుకొస్తోంది. ఈసారి కూడా పండుగకు ముందే ప్రకటన వెలువడి, లాభాల వాటా కార్మికుల ఖాతాల్లో జమ అవుతుందని వారు ఆశిస్తున్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను యాజమాన్యం త్వరగా ఖరారు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ప్రస్తుతం సింగరేణి కార్మికుల చూపంతా యాజమాన్యం ప్రకటించనున్న లాభాలపైనే ఉంది. సంస్థకు వచ్చిన నికర లాభాలు ఎంత? అందులో కార్మికులకు ఎంత శాతం కేటాయిస్తారు? గతేడాది కంటే వాటా పెరుగుతుందా? అనే ప్రశ్నలకు దసరా సమీపించే నాటికి సమాధానం లభించే అవకాశం ఉంది. 40 శాతం వాటా కోసం కార్మిక సంఘాలు పట్టుబడుతున్న నేపథ్యంలో యాజమాన్యం తీసుకునే నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

తరగతి గది బోధనను బలోపేతం చేయడమే మానిటరింగ్ అంతిమ లక్ష్యం

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమంలో వెల్లడి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తరగతి గది బోధనా పద్ధతులను బలోపేతం చేయడం, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడమే అకడమిక్ మానిటరింగ్ యొక్క ప్రధాన ఉద్దేశమని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యాధికారులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పెద్దపల్లి జిల్లాలో క్రమబద్ధంగా అమలు చేస్తున్న అకడమిక్ ప్యానల్ విధానంపై వివరణాత్మక ప్రజెంటేషన్ సమర్పించారు. పాఠశాలల పర్యవేక్షణ కేవలం తనిఖీలకే పరిమితం కాకూడదని, ఉపాధ్యాయులకు అకడమిక్ సహకారాన్ని అందిస్తూ వారిలో ఉన్న భయాన్ని పూర్తిగా తొలగించాలని సూచించారు. పాఠశాల సందర్శనలో భాగంగా ప్రత్యక్ష స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిలను గుర్తించి, దానికి అనుగుణంగా స్పష్టమైన బోధనా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయుల బోధనలోని మంచి అంశాలను అభినందిస్తూనే, వారిని మరింత ప్రావీణ్యులను చేసేందుకు ఆచరణ సాధ్యమైన సానుకూల ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులు కేవలం శ్రోతలుగా ఉండకుండా ప్రశ్నించడం, చర్చించడం ద్వారా స్వయంగా నేర్చుకునేలా డిజిటల్ టూల్స్, బోధనా సామగ్రిని ఉపయోగించాలని పిలుపునిచ్చారు. కాంప్లెక్స్ సమావేశాలు, సబ్జెక్ట్ ఫోరమ్‌ల ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ తగిన మార్గదర్శనం చేయాలని చెప్పారు. క్వాలిటీ కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయి నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ప్రత్యేక లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలన్నారు. ఒక్కసారి తనిఖీ చేసి వదిలేయకుండా మండల విద్యాధికారులు నిరంతర ఫాలోఅప్ పర్యవేక్షణ ద్వారానే పాఠశాలల్లో ఆశించిన స్థాయి విద్యా ప్రమాణాలు సాధించవచ్చని కలెక్టర్ వివరించారు.



విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలు పెంపొందించాలి

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

పెద్దపల్లిలో 10 వేల మంది విద్యార్థులతో భారీ హర్ ఘర్ తిరంగా ర్యాలీ

పెద్దపల్లిలో హోరెత్తిన జాతీయ నినాదాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే జాతీయ భావాలు,





దేశభక్తిని పెంపొందించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి నాయకత్వంలో గురువారం హర్ ఘర్ తిరంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాంచందర్ రావు భారీ జెండా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. 10 వేల మందికి పైగా విద్యార్థులు చేతిలో మువ్వన్నెల జెండ పట్టుకుని పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశం పట్ల ప్రేమ, సేవా భావాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా రంగంలో అపూర్వమైన సంస్కరణలు అమలు చేస్తోందని, విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ మెడికల్ కాలేజీలు, విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతోందని తెలిపారు. యువత తమ ప్రతిభతో భారత్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టాలని కోరారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, గోమాస శ్రీనివాస్, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, చందుపట్ల సునీల్ రెడ్డి, బల్మూరి వనిత, మీస అర్జున్ రావు, జంగా చక్రధర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, కందుల సంధ్యారాణి, చల్ల నారాయణరెడ్డి, పెంజర్ల రాకేష్, కావేటి రాజగోపాల్, ఊషణ అన్వేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల జోలికొస్తే సహించేది లేదు..!

కాంగ్రెస్ నేత స్వామిరెడ్డిపై భగ్గుమన్న పాత్రికేయులు

తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మహా ధర్నా



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: జర్నలిస్టుల హక్కులపైనా, వారి నివేశన స్థలాలపైనా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి తీరును నిరసిస్తూ హుజూరాబాద్‌లో అగ్రహజ్వాలలు మిన్నంటాయి. జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై న్యాయస్థానంలో వేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే సొంత పార్టీ మంత్రులను సైతం దుర్భాషలాడుతున్న స్వామిరెడ్డిని కాంగ్రెస్ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ ప్రెస్ క్లబ్, ప్రజాసంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ పురవీధుల గుండా సాగిన భారీ ర్యాలీతో హుజూరాబాద్ వీధులు హోరెత్తాయి. జర్నలిస్టులతో పాటు ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పేద విలేకరుల ఇళ్ల స్థలాలపై కుట్ర

ఈ సందర్భంగా హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎలాంటి సంబంధం లేకపోయినా కేవలం కక్ష సాధింపు ధోరణితోనే కోర్టును ఆశ్రయించి 50 మంది పేద విలేకరుల కడుపు కొట్టేందుకు స్వామిరెడ్డి దారుణమైన కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత 20 ఏళ్లుగా అద్దె ఇళ్లలో ఉంటూ అరకొర ఆదాయంతో దయనీయ జీవితాలు గడుపుతున్న పాత్రికేయుల స్థలాలను లాక్కోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉంటూనే మంత్రులకు, క్షేత్రస్థాయి నాయకులకు మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తున్న ఆయనపై పార్టీ అధిష్ఠానం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు.

అక్రమాలకు కేరాఫ్... బోగస్ బిల్లులు, సర్కారు భూమి కబ్జా....!

ఈ ఆందోళనలో స్వామిరెడ్డిపై తీవ్రస్థాయిలో అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏ పని చేయకుండానే ఎం.బి. రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయల ప్రభుత్వ బిల్లులు పొందుతున్నాడని నిరసనకారులు బహిరంగంగా ఆరోపించారు. అంతేకాకుండా, హుజూరాబాద్ పట్టణంలోని సర్వే నంబర్ 125లో గల దాదాపు 300 గజాల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా తన వ్యక్తిగత కార్యాలయాన్ని నిర్మించుకున్నారని ధ్వజమెత్తారు. పనులు చేయకుండానే రికార్డులు సృష్టిస్తూ, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే ఇటువంటి వ్యక్తులు జర్నలిస్టుల స్థలాలపై కేసులు వేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు తక్షణమే జోక్యం చేసుకుని ఈ కోర్టు కేసుల చిక్కుముడిని విప్పాలని, విలేకరులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తేల్చిచెప్పారు.

ఆటపాటలతో మార్మోగిన నిరసన ప్రాంగణం

ర్యాలీ అనంతరం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవంపై కళాకారులు ఆలపించిన ఉద్యమ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి ఆటపాటలతో నిరసన ప్రాంగణం ఉద్యమ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, సందెల వెంకన్న, ప్రియదర్శిని, మాడుగుల ఓదెలు, సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్‌తో పాటు నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. స్వామిరెడ్డి వైఖరి మారకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి

ప్రభాత వార్త కోనరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ కు కార్మిక సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి సుమారు 30 నెలలు గడిచినా ఇప్పటివరకు ఆ హామీ అమలుకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.వెంటనే హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు సంక్షేమ పథకాలు, ఆర్థిక భద్రత కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 24వ తేదీన కలెక్టరేట్ ముట్టడి, ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోకుర్తి రాజు, యాస శ్రీనివాస్, కార్మికులు మహేష్, నవీన్, సత్యం తదితరులున్నారు.



నేరాలు-దారుణాలు

పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందుతుల అరెస్ట్

నిందితులపైతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలల్లో 28కి పైగా కేసులు

వివరాలు వెల్లడించిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు

చందుర్తి / ప్రభాత వార్త:



పోలీసుల పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇద్దరిని చందుర్తి సర్కిల్ కార్యాలయంలో గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.ఈసందర్భంగా డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ....నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన హైదరాబాద్ మీర్‌పేట్‌లోని అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్ (30).సూర్యాపేటకు చెందిన వ్యక్తి ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్ కుమార్ (31) అనే వ్యక్తులు మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్సాక్షన్ సెంటర్లకు సంబంధించిన ఫోన్ నంబర్లను గూగుల్, టెలిగ్రామ్ ద్వారా సేకరిస్తు అమాయక బాధితులకు ఫోన్ చేసి, తాము ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారిగా పరిచయం చేసుకుని, పోలీస్ అధికారులకు అత్యవసరంగా హాస్పిటల్ ఖర్చుల కోసం డబ్బులు అవసరమయ్యాయని, వెంటనే ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాలని నమ్మించే వారని,నిందితులు తమ నేరానికి అనుగుణంగా ముందుగానే ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని, తమ సర్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి వారి నంబర్‌ను తీసుకుని,ఆ తర్వాత ఆ నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి, బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారని, డబ్బులు బదిలీ అయిన అనంతరం నిందితులు పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారని తెలిపారు.ఇందులో భాగంగా నిందితులు సాయిచంద్, శరత్ కుమార్‌లు చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి తాము చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి ని మాట్లాడుతున్నామని పరిచయం చేసుకున్నారని.తన బాబు ప్రాణం బాగోలేక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించామని అత్యవసరంగా రూ.70,000 అవసరముందని, డబ్బులు పంపిస్తే హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని పెంటయ్యను నమ్మించారని.నిందితులు చెప్పిన మాటలను నిజమని నమ్మిన పెంటయ్య డబ్బులు పంపేందుకు సిద్ధం కాగా నిందితులు హైదరాబాద్‌కు చెందిన ఒక పెట్రోల్ బంక్ కు ఫోన్ నంబర్‌ను అతనికి ఇచ్చారు. ఆ నంబర్‌కు రూ.70,000 ఆన్‌లైన్‌లో పంపించాడు. డబ్బులు పంపిన అనంతరం నిందితులు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చందుర్తి సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలను ఉపయోగించి నిందితుల అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి నిందితుల నుంచి నేరం ద్వారా సమకూరిన సొమ్ములో భాగంగా రూ.18,000 నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కి తరలించారు. కేసును చాకచక్యంగా వ్యవహరించి నిందుతులను అరెస్ట్ చేసిన సి.ఐ రవీందర్,ఎస్.ఐ రమేష్, ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బంది అనిల్, గంగ రెడ్డి ల ను డిఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

కళాకారుల బకాయిలు తక్షణమే చెల్లించాలి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ కళాకారుల బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... పాత బిల్లులు చెల్లించకుండానే పండ్రాగస్టు కార్యక్రమాలకు కళాకారులను ఆహ్వానించడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, జాతరలు, ఉత్సవాల్లో కళా ప్రదర్శనలు ఇస్తూ తెలంగాణ సంస్కృతిని కాపాడుతున్న కళాకారుల కుటుంబాలు బకాయిల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. సుమారు రూ. 4 కోట్ల నుంచి రూ. 7 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు కళా సంఘాలు చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రకటించాలని కోరారు. ఈ నెలలోపే పెండింగ్ బిల్లులన్నిటి చెల్లించాలని, భవిష్యత్తులో కార్యక్రమం పూర్తయిన నిర్దిష్ట గడువులోనే పారితోషికాలు చెల్లించే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కళాకారులకు పెన్షన్లు అందించి ప్రభుత్వం భరోసా కల్పించాలని ఆయన కోరారు.

51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి

విద్యాశాఖలో జీ ఓ 190 వెంటనే అమలు చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే వేతన సవరణ అమలు చేయాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ఎస్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్, ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఎస్టీయూ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలకు లోబడి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎదురుచూస్తున్న వేతన సవరణను ఇకపై జాప్యం చేయకుండా 51 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు ఊరట



గా జారీ చేసిన జీవో 190 ను విద్యాశాఖలో సైతం వెంటనే అమలు చేయాలని కోరారు.గత 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం ఎస్టీయూ నిరంతరం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు సిరిపురం రాజేష్, జిల్లా నాయకులు పరందాం, ఎండీ నజ్మోద్దిన్ పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

కథలాపూర్(ప్రభాతవార్త)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీలు గురువారం కథలాపూర్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి ని పెంచడమే లక్ష్యంగా,దేశం కోసం పోరాడిన వ్యక్తులను స్మరించుకోవడం కోసం ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. 2047 వరకు ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురువుగా ఎదగడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో ముందుకెళు తున్నారన్నారు. జెండా పట్టుకుంటే ర్యాలీ అవుతుంది.గుండెలో ఉంటే దేశ



భక్తి అవుతుందన్నారు. ప్రతిఒక్క పౌరుడు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయలని నాయకులు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాచ మడుగు వెంకటేశ్వ ర్రావు,ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, కథలాపూర్ మహేష్,సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందరి శ్రీనివాస్,ఆరే శివ, రాజేష్,నరేందర్, శ్రీధర్,గంగాధర్, మహేష్,రాజేష్,శ్రీకర్,ప్రసాద్, అజయ్, సునీల్,మహేష్,సాయిరెడ్డి, నరేష్, వెంకటేష్,కిరణ్, రాహుల్, చరణ్, రూపేష్, పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డుల పంపిణీ

భీమారం,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో భీమారం మండలంలోని మోత్కురావుపేట్ గ్రామం లో భూమల్ల మహేష్ ముందుకు వచ్చారు. ఎంపీయుపి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ టై, బెల్ట్, ఐడీ కార్డులను స్పాన్సర్ చేశారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పాఠశాల అభివృద్ధిపై తనకున్న బాధ్యతను మహేష్ చాటుకున్నారు. పిల్లల విద్యాభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేష్, సర్పంచ్ ఏనుగుల లచ్చయ్య, ఉప సర్పంచ్ జంగ్గ మధు, ఫోతర్ల శ్రీనివాస్, దుపేట తిరుపతి, రాయిల్లా మల్లేశం, ఊరుమడ్ల రాజు తిరుపతి, బైకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌బిఎం కళాశాలలో ఆరంభ్

కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని పిఆర్‌బిఎం కళాశాలలో ఆరంభ్ పేరా స్వాగతోత్సవ వేడుకలు స్థానిక పిబి గార్డెన్స్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు మత్తు పానీయాలకు బానిస కాకుండా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల కరస్పాండెంట్స్ ఏం ఏ బారి, బండి మహదేవ్,గుజ్జేటి వెంకటేష్, చౌకి రమేష్, బాలాజీ దామోదర్, శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్లు నవీన్, కృష్ణ, వీజీ రెడ్డి, ఉపన్యాసకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీషర్టుల పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన 58 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన తోకల ప్రవీణ్, అల్లెపు గంగాధర్, బత్తుల లింగం, పారిపెల్లి విజయ్, కట్టేకోల రాములు స్పోర్ట్స్ టీషర్టులను అందజేశారు. విద్యార్థుల పట్ల అభిమానంతో టీషర్టులను అందజేసిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

చిట్యాల లక్ష్మీనారాయణను పరామర్శించిన తిరుమల గంగాధర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణానికి చెందిన 20వ వార్డు



కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లక్ష్మీనారాయణ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు 18వ వార్డు కౌన్సిలర్ రహీమ్, రిజ్వాన్ పాషా, ఏంబేరి సత్యనారాయణ, చిట్మెల్లి రంజిత్ గుప్తా, రహీమ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



నరేంద్ర మోడీ వికలాంగుల కోసం ప్రత్యేక చొరవ

కోరుట్ల, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మరియు అలింకోసంస్థ వారు ఏర్పాటు చేసిన మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల వారికి కృత్రిమ అవయవాల కొలతల శిబిరం కోసం నిజాంబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ సహకారంతో జగిత్యాల జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డులో గల సి ఎం ఎస్ గార్డెన్లో ఈరోజు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డి డబ్ల్యు ఓ ఆడెపు భాస్కర్, కోఆర్డినేటర్ కొండయ్య, సిడిపిఓ పద్మ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణలు దివ్యాంగులను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శిబిరాన్ని ఉపయోగించుకొని తమకు కావాల్సిన కృత్రిమ అవయవాల కొలతలను తీసుకొని రసీదును దగ్గర పెట్టుకోవాళ్లని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. నరేంద్ర మోడీ వికలాంగుల కోసం ప్రత్యేక చొరవ చూపి ఈ కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రంలో ఏర్పాటు చేశారు మన కోరుట్ల నియోజకవర్గం నిజాంబాద్ ఎంపీ అరవింద్ గారి సహకారంతో మహిళ, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలీంకో సంస్థ ద్వారా ఉచిత బ్యాటరీ ట్రై సైకిల్ కొరకు దివ్యాంగుల ఎంపిక, కృత్రిమ అవయవాల కొలతల శిబిరము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా వికలాంగుల విభాగం నాయకులు చెట్పల్లి ఓం ప్రకాష్, లంక దేవదాస్, మిట్టపల్లి వెంకట సాయి, ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందె నవీన్, ఎండోమెంట్ కార్మిక సభ కన్వీనర్ మాడవేణి నరేష్, యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గురువారం శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. గ్రాసర్పంచ్ మకిలి దాసు, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, వార్డు సభ్యులు, దేశవేణి కృష్ణ లు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కులపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

భీమారం, ప్రభాతవార్త :

మండలంలోని మన్నెగూడెం గ్రామంలో గల నాలుగు అంగన్వాడీ కేంద్రాలను జగిత్యాల ప్రాజెక్ట్ అధికారి, సీడీపీఓ జయప్రద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించి, వారికి అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.అంగన్వాడీ టీచర్లకు సమయపాలన పాటిస్తూ ప్రీస్కూల్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. నెలకోసారి సర్పంచ్ సమక్షంలో తల్లుల సమావేశం నిర్వహించి, బాలామృతం, గుడ్లు సక్రమంగా పంపిణీ చేయడంతో పాటు పిల్లల బరువులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, చిన్నారుల ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ షైని మాథ్యూ, అంగన్వాడీ టీచర్లు వినోద, కవిత, రమ, ఆయా మమత పాల్గొన్నారు.



చేయూత పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియ పకడ్బందీగా చేయాలి

ఈ నెల 31 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : చేయూత పింఛన్ల కోసం జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.చేయూత పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడు రకాల పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో మొదలుపెట్టామని తెలిపారు. ప్రతి దరఖాస్తుతో పాటుగా ఆధార్ కార్డ్, వయసు ధ్రువీకరణ (ఓటర్ కార్డు/జనన ధ్రువీకరణ పత్రము/విద్యాభ్యాసం ధ్రువీకరణ పత్రం) రేషన్ కార్డ్, తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్ బుక్ జత చేయాలని సూచించారు.వితంతు మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలు గ్రామాల్లో 30 ఏండ్ల వయసు, పట్టణాల్లో 35 ఏండ్ల వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని, వీరికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, వార్డు అధికారులు ధృవీకరణ చేయాలని అన్నారు. దివ్యాంగులకు సదరం శిబిరం ద్వారా మంజూరు అయిన 40 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం, చెవిటి వారికి 51 శాతం వైకల్య ధ్రువీకరణ యూ డీ ఐ డీ పత్రం ఉండాలని సూచించారు. తల సేమియా, సికిల్ సెల్, హిమోఫోలియా బాధితులు కూడా యూడీఐడీ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలు జాగ్రత్తగా నింపాలని, కావాల్సిన పత్రాలను జత చేసి ఆన్లైన్ కూడా పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సర్పంచులు సమన్వయంతో పనిచేయాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేసే మండల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన . పలు అంశాలపై చర్చించారు.అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సర్పంచుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తీర్చాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని మండల విద్యాభివృద్ధికి ఏడు కోట్ల పైగా నిధులు ఖర్చు చేసామన్నారు. సర్పంచులు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచాలని వారు కోరారు. గత ప్రభుత్వం నిరక్ష్యం వల్ల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆరు పడకల ఆసుపత్రిగా మార్చాలని త్వరలోనే 30 పడకల ఆసుపత్రిగాతీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. త్వరలోనే మండలంలో 108 సేవలు కల్పిస్తామన్నారు.రాబోయే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సభకు రావాలని ఆదేశించారు. మొక్కజొన్నల కొనుగోలు విషయంలో రైతులకు రావలసిన గన్ని సంచుల డబ్బులు త్వరలో వారి వారి రైతుల ఖాతాలో జమ చేయి చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ మాల, డి ఎల్ పి ఓ దేవకీ దేవి, డీప్తి పి ఆర్ ఏడి,రమణారెడ్డి, సూపర్డెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

అవయవ దానంలో ఓదెల ఆదర్శం

-నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించిన తహసిల్దార్



ఓదెల, ప్రభాతవార్త:ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల కస్తూర్బా కళాశాలలో నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి మాట్లాడుతూ 2008 నుంచి ఇప్పటివరకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,640 నేత్రదానాలు, 160 దేహదానాలు, 95 అవయవ దానాలు జరిగాయని తెలిపారు. ఇందులో ఓదెల మండలం నుంచి 250కి పైగా నేత్రదానాలు జరగడం విశేషమన్నారు. ఓదెల, అబ్బిడిపల్లి గ్రామస్తులు మరణానంతరం నేత్రదానం చేస్తామని సర్పంచ్‌ల ఆధ్వర్యంలో తీర్మానాలు చేయడం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందన్నారు.ముఖ్య అతిథి గా పాల్గొన్న తహసిల్దార్ వనజ మాట్లాడుతూ అవయవ దాన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ప్రిన్సిపాల్ కె. జ్యోతి, ఎస్ఓ తదితరులు మాట్లాడుతూ మారుమూల మండలంలో అవయవ, నేత్ర, శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ కల్పిస్తున్న చైతన్యం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పీ.ఎం.శ్రీ బీర్ పూర్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టీషర్టుల పంపిణీ

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా టీ షర్టుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం ప్రత్యేక చొరవ మరియు మోటివేషన్‌తో గ్రామానికి చెందిన దాతలు ముప్పాళ్ళ రాంగోపాల్ రావు ముందుకు వచ్చారు. తమ తండ్రి కీర్తిశేషులు ముప్పాళ్ళ కిషన్ రావు జ్ఞాపకార్థం 20, వేల రూపాయలు విలువగల టీషర్టులను పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ గారు విద్యార్థులకు టీషర్టులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుదర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమానికి ముందుకొచ్చి విరాళం అందించిన ముప్పాళ్ళ రాంగోపాల్ రావు గారికి, సహకరించిన చిట్నేని విజయ్ రావు గారికి పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఖిఅమ్మ ఆదర్శ పాఠశాల కమిటీఖి చైర్‌పర్సన్ సముద్రాల శ్రీలత, బీర్పూర్ కాంప్లెక్స్ హెచ్ఎం చెరుకు శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, షేక్ రజియా, కందుకూరి లలిత, గంగిపల్లి మోనిక పాల్గొన్నారు. అలాగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు యశోద రమేష్, యశోద తిరుపతితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



నూతన గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా వెంకటరెడ్డి

వీణవంక



వీణవంక మండలము లస్మక్కపల్లి గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైంది.అధ్యక్షునిగా గోపు వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి గా దాసారపు లిఖిల్.లు ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది.కాగా మిగతా కమిటీ నీ త్వరలోనే భర్తీ చేస్తామని మండల నాయకులు హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ ,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి,కొమ్మి డి రాకేష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ దాసారపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో పీఠం పై కమ్ముకున్న నీలి నీడలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లోని సింగిల్ విండో పీఠం పదవీ కాలం పొడిగించి ఇంచార్జి గా కొనసాగింపుగా ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసిన విషయం తెలిసిందే. గతం లో ఎన్నికల ద్వారా సింగిల్ విండో డైరెక్టర్లను, చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకునేవారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికల పద్ధతికి స్వస్తి చెప్పి డైరెక్ట్ గా నియామకాలు చేపట్టే ప్రక్రియ ను తీసుకురానుంది. ఈ నేపథ్యంలో కేవలం అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు చెప్పినట్టు మాత్రమే ఎంపికలు జరగనున్నట్లు సమాచారం. ఇతర పార్టీల నాయకులకు ఎంపిక ప్రక్రియ లో ఎటువంటి అవకాశం ఉండక పోవడం పై పెదవి విరుస్తున్నారు. ఇక అధికార పార్టీకి చెందిన నాయకులు కూడా సింగిల్ విండో కమిటీ ఎంపిక లో పార్టీని మొదటి నుండి అంటిపెట్టుకొని, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన వారికి సముచిత స్థానం ఇవ్వడం లేదని ఆరోపస్తున్నారు. ఇతర పార్టీల నుండి వలస వచ్చిన వారికే పార్టీ ప్రాధాన్యం ఇచ్చి పదవులు కట్టబెట్టే విధంగా జరుగుతున్న వ్యవహారం పై ఆందోళన చెందుతున్నారు. మండల పదవులు ఇవ్వడం లో కూడా చిన్న చూపు చూస్తున్నారంటూ ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా సింగిల్ విండో పీఠం, డైరెక్టర్ల నియామకం విషయం లో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. మండల పదవులు, ఇతర పదవులు ఇవ్వడం లో పార్టీ కి చెందిన సీనియర్లకు అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు. ఇట్టి విషయాలపై పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను ఆశ్రయించనున్నట్లు విశ్వస నీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ ఇంచార్జీగా గడ్డం విశాల్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ డివిజన్ ఇంచార్జీ గా గడ్డం విశాల్ నియమితులయ్యారు. గురువారం స్థానికంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు ఆధ్వర్యంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వంతడుపుల బాబు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డివిజన్ పరిధిలో యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు విశాల్ విశేషంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.తన నియామకానికి సహకరించిన హుజురాబాద్ నియోజకవర్గ బిసి జేఏసి అధ్యక్షులు సంధ్యల వెంకన్న, అంబేద్కర్‌పూలేవాది డివిజన్ కన్వీనర్ రామగిరి అంకుష్, మండల కన్వీనర్ రామ్ సారయ్య, డివిజన్ కన్వీనర్ అంబాల కుమారస్వామిలకు గడ్డం విశాల్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, డివిజన్‌లోని అంబేద్కర్ వాదులు, యువతను ఏకం చేస్తూ సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు.

నిండు గర్భిణీ ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:నిండు గర్భిణీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బొంతల లావణ్య (27) ఆత్మహత్యకు పాల్పడింది. నిండు గర్భిణీ అయినా లావణ్య కు 9 నెలలు నిండినట్లు సమాచారం. మృతురాలికి నాలుగేళ్ల కుమారుడు ఉండగా, ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సింది. స్థానిక ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

మున్సిపల్ నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్ ని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు లంక శ్రీకాంత్, బర్ల లక్ష్మన్ మున్సిపల్ సిబ్బందితో కలసి సురేష్ నాయక్ ని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరుస్తూ, కార్మికుల సంక్షేమానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్



అధికారులు, సిబ్బందితో పాటు శానిటరీ జవాన్లు ముజీబ్, నరేష్, శేఖర్, నాయక్, అనిల్, శ్రీను, సంజీవ్, రాజేష్, రమేష్, అమర్, ప్రశాంత్, నిజాం, అశోక్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మండల సోషల్ మీడియా ఇంచార్జీల నియామకం

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమావేశంలో సోషల్ మీడియా కి సంబంధించిన మండల కన్వీనర్లు గా అన్ని గ్రామాల ఇన్చార్జీలను ఎన్నుకోవడం జరిగింది.ఇట్టి సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలల జలపతి రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య,వివిధ గ్రమల సర్పంచులు,ఉపసర్పంచులు,మండల నాయకులు వైవీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలల జలపతి రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని ధీమా వ్యక్తం



చేస్తూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

చిట్టాపూర్ అంగన్వాడీలో అన్న ప్రసన్న అక్షరాభ్యాసం

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్, మల్లాపూర్ లో లో అంగన్వాడీ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షర అభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సంపతి శంకరమ్మ, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ బాల్సాని ప్రణయ్ గౌడ్, అంగన్వాడి టీచర్లు ఇల్లందులో స్వరూప,బూరం గంగాభవాని, నల్ల వసంత, వసంత, గో పిడి రాధా,, రజిత హెల్త్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఉచిత హెల్త్ చెకప్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరపేట్ రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం విద్యార్థినులకు ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ విద్యార్థినుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఫ్రెండ్స్ డే, హిరోషిమా–నాగసాకి స్మారక దినం, సీక్యూఐ డే, అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఆయా దినోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులకు ఆట వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు



ఆరోగ్యంగా ఉండటంతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్‌రావు, జనరల్ సెక్రటరీ బొమ్మెల శివ, క్యాషియర్ జోగ జగదీశ్వర్, ఇల్లెందుల శ్రీనివాస్, మర్రి భాస్కర్, పి. కృష్ణవేణి, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన ఇంటర్మీడియట్ విద్యాధికారికి సన్మానం

మల్లాపూర్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా నూతన ఇంటర్మీడియట్ విద్యాధికారిగా వై. రమేష్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్–711 ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. రమేష్ బాబు మాట్లాడుతూ నూతన సిలబస్‌కు అనుగుణంగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి లెక్చరర్ తమ బోధనా శైలిని ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, బ్యాగ్, బెల్ట్, షూస్ తదితర సౌకర్యాలు ప్రతి విద్యార్థికి సక్రమంగా అందేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్–711 జిల్లా అధ్యక్షులు వి. నర్సయ్య, జిల్లా కార్యదర్శి డా. పి. తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజేష్, రాష్ట్ర కార్యదర్శి విజేందర్, కోశాధికారి సి.హెచ్. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



జువ్వాడి నరసింగరావు సహకారంతో నూతన తాగు నీటి బోరు ప్రారంభం

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండల కేంద్రం లోని ఒడ్డెర కాలనీ లో డిపెప్ పాఠశాల లో తాగునీటి సమస్యను పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ అధ్యక్షులు జువ్వాడి నరసింగరావు సహకారం తో గ్రామ పంచాయతీ పాలకవర్గం నూతన తాగునీటి బోరును ప్రారంభించింది.మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల లో నీటి ఇబ్బందులు తొలగిపోతాయని, విద్యార్థులకు,ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందని,వేసవి కాలంలో తలెత్తే త్రాగునీటి ఎద్దడిని ముందస్తుగా నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,అరికుప్పల రాజం,ముత్యాల గంగా రాజం,శనిగారపు లావణ్య నరేష్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్,ఒడ్డెర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



పొలంబడి - రైతులతో ముఖాముఖి కార్యక్రమం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు



క్షేత్రస్థాయి ప్రత్యక్ష అనుభవం ద్వారా వ్యవసాయం, రైతుల కష్టం, పంటల సాగు విధానాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఎంఆర్ పిఎస్ వర్షకొండ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం "పొలంబడి - రైతులతో ముఖాము" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమీపంలోని వరి పొలాలను సందర్శించి వరి నాట్లు వేసే విధానం, నారు పెంపకం, పొలాన్ని సిద్ధం చేయడం, నీటి వినియోగం, ఎరువుల వినియోగం, పంట సంరక్షణ, దిగుబడి తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులు రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలు, రైతులు పడే శ్రమ, పంట సాగుకు అయ్యే ఖర్చులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు వ్యవసాయ ప్రక్రియను విద్యార్థులకు సులభంగా వివరించారు. ఈ సందర్భంగా రైతు మీరా రాజేష్ మాట్లాడుతూ రైతుల కష్టాన్ని, ఆహార ధాన్యాల విలువను వివరించారు. రైతుల శ్రమ వల్లనే ప్రతిరోజూ మనకు ఆహారం లభిస్తుందని, రైతులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు అచ్చా విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లో చదివే విషయాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా వారి అవగాహన మరింత పెరుగుతుందని తెలిపారు. రైతుల శ్రమను, వ్యవసాయ ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పొలంబడి - రైతులతో ముఖాముఖి" కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవసాయంపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందడంతో పాటు రైతు శ్రమకు గౌరవం, ఆహారం విలువ, ప్రకృతి పట్ల బాధ్యత వంటి విలువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత, విద్యార్థినీ విద్యార్థులు, రైతు మీరా రాజేష్ పాల్గొన్నారు.

బిసి ఎస్సి ఎస్టీ ఐక్య వేదిక చైర్మెన్‌గా దండుగుల అంజిరాజ్ ఎన్నిక



మల్లాపూర్ ప్రభాతవార్త: బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం పనిచేసే బిసి ఎస్సి ఎస్టీ ఐక్య వేదిక నూతన చైర్మెన్ గా దండుగుల అంజిరాజ్ వైస్ చైర్మెన్ గా పబ్బతి కిరణ్ క్యాసియర్ గా అరిసెల్ల మనోహర్, ను గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు ఐక్య వేదిక నిర్వహించిన సమావేశంలో ఐక్య వేదిక నాయకులు పాల్గొని అంజిరాజ్ పేరును ప్రతిపాదించగా, అందరూ ఆమోదం తెలిపారు.దండుగుల అంజిరాజ్ గత కొంతకాలంగా వెనుకబడిన వర్గాల సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఆయన నాయకత్వంలో ఐక్య వేదిక మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆకాంక్షి చారు.ఈ సందర్భంగా దండుగుల అంజిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిసి, ఎస్సి, ఎస్టీల సమస్యల పరిష్కారం మరియు హక్కుల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకుల సంపతి ఆశాలు, కడకుంట్ల సాయి,పోతుకంటి శ్రీనివాస్,బెజ్జరవు సుధర్శన్ నూతిపెల్లి మురళీ,మైలారం అశోక్, మిర్యాల ప్రభుకర్ ,రాపర్తి నర్సయ్య బోడ సురేందర్ బల్సాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు భిక్ష కాదు... విద్యార్థుల హక్కు

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే
ప్రజాప్రతినిధులను తిరగనివ్వం
ఉధృతంగా ఎస్ఎఫ్ఐ ధలో కలెక్టరేట్ ముట్టడి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ధలో కలెక్టరేట్ ఉధృతంగా సాగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివచ్చారు. కలెక్టరేట్ ముందు బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన అనంతరం ఏవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ..10,814 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలల్లో సర్టిఫికెట్లు అందక, ఫీజులు చెల్లించలేక వేలాది మంది విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకుని కూడా విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించడం విచారకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునేది లేదని, వెంటనే



బకాయిలు చెల్లించకపోతే జిల్లాలో మంత్రులను, ఎమ్మెల్యేలను తిరగనివ్వమని హెచ్చరించారు. మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సరిపడా తరగతి గదులు కేటాయించాలి. ఎలక్షన్ కమిషన్ స్వాధీనంలో ఉన్న స్ట్రాంగ్ రూములను వెంటనే ఖాళీ చేసి తరగతులకు అందుబాటులోకి తేవాలి. జిల్లాలో బీసీ మహిళా కళాశాల హాస్టల్ మరియు ఎస్టీ బాలుర హాస్టల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, ఎంఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, జిల్లా నాయకులు సాయిరాం, రషీద్, విజయ్, బాలాజీ, ఆదిత్య, రేహాన్, మానస, అఖిల, ప్రియాంక, ప్రవళికతో పాటు భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లో హత్య రాజకీయాలుకు తావులేదు
డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు చేయదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు . ఇటీవల మరణించిన వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు చేస్తుందనడం సరికాదన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీలో తావు లేదని అన్నారు . ఆర్థిక పరమైన లావాదేవీలు, వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యను రాజకీయ హత్య అని స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అనడం సరికాదన్నారు. నేరెళ్ల ఘటనలో బాధితులు గోపాల్ చనిపోవడం రాజకీయ హత్య అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమ పార్టీ అని అన్నారు. వెంకటేశం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, సంక్షేమ



పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు అందజేసేలా కృషి చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తుందన్నారు ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు సుర దేవరాజు, కౌన్సిలర్ ఆడెపు చంద్రకళ, గాజుల సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన విస్తృతంగా కల్పించాలి

-రోగులకు కౌన్సెలింగ్, మెరుగైన వైద్యం అందించాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : ఎయిడ్స్ నియంత్రణపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణపై వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, విద్య, యువజన శాఖ, జడ్పీ సీఈవో తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎయిడ్స్ పాజిటివ్ కేసులు ఎన్ని ఉన్నాయి? వారు ఎక్కడ వైద్య సేవలు పొందుతున్నారు, మందులు కౌన్సెలింగ్ తదితర సేవలు ఎక్కడ పొందుతున్నారని అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 1283 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వారికి నెలనెలా మందులు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, రోగులకు నిరంతరం వైద్యం, మందులు, కౌన్సెలింగ్ చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్



సెంటర్ల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ధర్నా
ఆగ్రహించిన రైతులు సొసైటీకి తాళం

గంభీరావుపేట, ప్రభాతవార్త:యూరియా కొరత నిరసిస్తూ గంభీరావుపేట మండలం కొత్తపల్లి రైతులు గురువారం ఆందోళనకు దిగారు. సహకార సంఘంలో యూరియా అందుబాటులో లేకపోవడం ఆగ్రహించిన రైతులు సొసైటీ కి తాళం వేసి సొసైటీ ఎదుట బైఠాయించారు. యూరియా బుకింగ్ చేసుకునేందుకై రైతులు ఫోన్లు పట్టుకొని సొసైటీ వద్దకు వచ్చి తీరా బుక్ చేసే సమయానికి యాప్ పనిచేయకపోవడం రైతులు ఆగ్రహానికి గురయ్యారు. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవడం రైతులకు ఇబ్బందిగా మారుతుంది. బుక్ చేసుకునే సమయానికి సాంకేతిక లోపంతో యాప్ పని చేయకపోవడం రైతులకు తలనొప్పిగా మారింది. సహకార సంఘాల్లో తగినన్ని విలువలు లేకపోవడం యాప్ బుకింగ్ కై సొసైటీకి వచ్చే రైతులు యూరియా అందకపోవడం వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. యూరియా కోసము గంటల తరబడి వీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు పొలం పనులు చూసుకుని మరోవైపు యూరియా కోసం నిరీక్షించడం ఇబ్బందిగా మారిందని రైతులు వాపోతున్నారు. పంటలకు సరిపడు యూరియాను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. యూరియా లేకపోవడం ఆగ్రహించిన రైతులు సొసైటీకి తాళం వేసి ఆందోళన దిగారు. సీఈఓ వివరయూరియా కొరతపై కొత్తపల్లి సింగిల్ విండో సీఈవో రాజయ్యను వివరణ కోరగా రైతులు వచ్చిన సమయంలో యాప్ నందు కొద్దిసేపు సాంకేతిక లోపం తలెత్తినట్లు తెలిపారు. అరగంటలోపు యాప్ యధావిధిగా పనిచేయడంతో రైతులకు యూరియా అందించినట్లు పేర్కొన్నారు. యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు.





సిరిసిల్ల వార్త



శ్రావణమాసంలో రాజన్న భక్తులకు దర్శనం కల్పించాలి
బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త: వేములవాడ రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల పేరుతో గత 9 నెలలుగా భక్తులకు దర్శనాన్ని నిలిపివేయడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. రాజన్న దర్శనం భక్తులకు కల్పించేలా చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అభివృద్ధి జరుగుతున్న రాజన్న ఆలయంలో దర్శనం కోసం ఎదురుచూస్తున్న భక్తులకు శ్రావణమాసంలో శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనానికి అవకాశం కల్పించాలని కోరారు . ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ దర్శనానికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు .శ్రావణమాసం అత్యంత పవిత్రమైన మాసమని, ఈ మాసంలో రాజన్నను దర్శించుకోవాలని లక్షలాది మంది భక్తులు కోరుకుంటారని పేర్కొన్నారు. వీరి వెంట పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన కాంపేల్లి శ్రీనివాస్



ముస్తాబాద్ ప్రభాత వార్త:గతములో సిద్దిపేట బస్ డిపో నుండి బస్ చికోడ్, లింగన్నపేట, ముచ్చర్ల,గ్రామాల మీదుగా కామారెడ్డి వెళ్ళేది, ఇప్పుడు ఆ బస్ రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీనివలన ఈ మూడు గ్రామాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించిన ముస్తాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాంపెల్లి శ్రీనివాస్ గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి బస్ కోసం వినతి పత్రం అందజేశారు.

ఇల్లంతకుంటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తా నుండి బీజేపీ నాయకులు గురువారం త్రివర్ణ జెండాతో బైకు ర్యాలీ నిర్వహించారు. దేశంలోని ప్రజలకు హక్కులు,బాధ్యతలు కూడా ఉంటాయని భారత రాజ్యాంగాన్ని,జాతీయ పతాకాన్ని,జాతీయ గీతాన్ని గౌరవించాలన్న భావన ప్రతి పౌరుడిలో రావాలని పలువురు నాయకులు సూచించారు.దేశం కోసం బార్డర్ లో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న జవాను లాగా ప్రతి పౌరుడు మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనిల్, నాయకులు సాయా గౌడ్,శ్రీనివాస్,హరీష్,స్వామి,అనిల్,చిమ్మనగొట్టు శ్రీనివాస్,ముత్తక్క, మల్లేశం,తదితరులు ఉన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

▶ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లోని ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించిన వేదిక నిర్మాణం, పతాకావిష్కరణ స్థలం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణం, స్టాల్స్, పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షి ంచారు.జిల్లావ్యాప్తంగా జరిగే కార్యక్రమాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ ,డి ఆర్ డి ఓ మరియు మున్సిపల్ సంబంధిత అధికారులతో సమన్వయం పెంచుతూ భద్రతా బందోబస్తును, ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని సూచించారు.ఆహ్వానితులకు, విద్యార్థులకు మరియు ప్రజలకు అవసరమైన నీటి సదుపాయాలు, వైద్య సిబ్బంది, శానిటేషన్ వ్యవస్థలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పతాకావిష్కరణ అనంతరం జరిగే అట్టహాసపూరిత పరేడ్, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు.విధుల్లో ఎటువంటి నిరక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు.ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టేలా అన్ని ఏర్పాట్లు నాణ్యతతో చేయాలని అన్నారు.జిల్లా ప్రజలంతా స్వాతంత్ర దినోత్సవ దినోత్సవాన్ని గౌరవంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకోవాలని ఆహ్వానించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, డిఆర్డిఏ రఘువరన్, డిపి ఆర్ వో శ్రీధర్, సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.వో కిషన్, ఎమ్మార్వో రామ్మోహన్, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, డిఆర్డిఎ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాలలో ఘనంగా తిరంగా ర్యాలీ





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని స్థానిక టౌన్ హాల్ నుండి తహసీల్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా గారు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ రాచకొండ యాదగిరి బాబు తో కలిసి బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి పాల్గొన్నారు.జాతీయ జెండాను చేతబూని నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. భారతమాతకు జై, వందేమాతరం నినాదాలతో జగిత్యాల పట్టణం మార్మోగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణంలో ప్రారంభమైన శ్రావణ మాస శోభ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలోని పురాతన శివవీధిలో గల శ్రీ విశ్వేశ్వర ఆలయంలో శ్రావణ మాసం తొలి రోజు. పురస్కరించుకుని మహిళలు సామూహిక లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఆలయంలో స్వామి వారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నపూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ పారాయణంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

అవకాశాలను వినియోగించుకోవాలి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని అభివృ ద్ధిని సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ అలియా మక్సూద్ అన్నారు. ఇంటర్ విద్యా ర్థులకు అధునాతన సౌకర్యాలతో భోధనను అందించేందుకు బోర్డు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని అన్నారు. సిసి కెమెరాలు, స్మార్ట్ టివిలు తదితర పథకాలను అమలు పరుస్తున్నదని అన్నారు. గతంలో టెక్ను పుస్తకాలు మాత్రమే అందించేదని, నోటుబుక్స్ కూడా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఒక్కో విద్యార్థికి 12 చొప్పున నోటు పుస్తకాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో అధ్యాపకులు రిజ్వానా, కెసెట్టి తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్అధికారి తిరుపతిరెడ్డి, రాజయ్య, జగన్, సాజిద్, మజీద్, సునీత, సుమేరా, శిల్ప, శ్రీలత, మాధవి, స్వరూప, సాయి శిల్ప, మహిత, రాగలహరి, ఆయేషా, అతియా, లైబ్రేరియన్ అంబేద్కర్ పాల్గొన్నారు.



గంగారం తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని గంగారం తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగారం తండా సర్పంచ్ వినోద్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండా పెద్దమనుషులు, నాయకులు, మహిళలు, చిన్నారులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెళ్లికాని బంజారా యువతులు తొమ్మిది రోజులపాటు తీజ్ అమ్మవారిని, సేవాలాల్ మహారాజ్‌ను భక్తిశ్రద్ధలతో పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. గోధుమలను చిన్న బుట్టల్లో నాటి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నీరు పోస్తూ తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా పాటలు, సంప్రదాయ నృత్యాలతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని యువతులు తీజ్ అమ్మవారిని ప్రార్థించారు. తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి తీజ్‌ను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దమనుషులు రెడ్డి నాయక్, శంకర్ నాయక్, తుకారం నాయక్, అజ్మీర రాజ్య నాయక్, లౌడియా మంగే నాయక్, లౌడియా శ్రీనివాస్ నాయక్, సూర్య నాయక్, తేజావత్ తిరుపతి నాయక్, తేజావత్ రాజేశం నాయక్, లౌడియా కాలియా నాయక్, తిరుపతి నాయక్, కిషన్ నాయక్, సురేష్ నాయక్, గంగారం రాజ్య, తిరుపతి, రమేష్, రాజు, బాలు, బాలియా, సురేష్, గోవిందు, దీప్‌సింగ్, రవీందర్, రాజా, రవి, శ్రీనివాస్, విక్రమ్ లు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండల పరిధిలోని మహితాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దుమాల రవి (35)నిరుపేద యువకుడు అనారోగ్యానికి గురై జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం రవి ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గారు గురువారం మండల, గ్రామ నాయకుల తో కలిసి పరామర్శించారు. మృతి ని కుటుంబానికి గ్రామంలో ఆయన కుటుంబం నివాసం నివాసించేందుకు కూడ ఇల్లు లేకపోవడంతో వారు గ్రామంలో ఉన్న శ్మశాన వాటిక లోనే కర్మకఖండలు జరిపించడం వల్ల అక్కడకు చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి వారిని చూసి చలించిపోయారు. వెంటనే వారికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్. మాజీ జడ్పిటిసి సభ్యులు గోపి మాధవి రాజారెడ్డి రాయికల్ మండల బి ఆర్ ఎస్. పార్టీ అధ్యక్షుడు బర్కం మల్లేశం రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగెటి అనిల్ మహితాపూర్ మాజీ యంపిటిసి గోపి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం, ఇటీవల మరణించిన గ్రామానికి చెందిన ప్రముఖ నాయకుడు గుంటీ చిన్నన్న నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని హర్షం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లతో పాటు చేయూత పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.బాలపల్లి గ్రామంలో నెలకొన్న శ్మశాన వాటిక సమస్యను త్వరలోనే శాశ్వతంగా పరిష్కరిస్తామని,గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తూ,అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేసే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నందయ్య,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,సర్పంచ్ రెడ్డి రత్నా, ఉప సర్పంచ్ గుంటి రవి,ఎంపీఓ రవి బాబు, ఏఈ విజయ్,డీటీ భూమయ్య,మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి,కడ మహేష్,మల్లేష్,భూమా రెడ్డి,గంగారాజు,శశి కుమార్,సతీష్‌లతో పాటు పలువురు వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

-ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

-వనరులను సమర్థవంతంగా వినియోగించాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధన్గర్ వాడీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. భవిత కేంద్రంలో గదులు కలియ తిరుగుతూ రిజిస్టర్ పరిశీలించారు. పిల్లలు, సిబ్బంది వివరాలు,చిన్నారులకు అందిస్తున్న ఫుడ్ వివరాలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. జిల్లాలోని 16 భవిత కేంద్రాల్లో తాగునీరు (వాటర్ డిస్పెన్సరీలు) ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సైతం యూనిఫామ్, పుస్తకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రంలో పేరెంట్స్ వెయిటింగ్ రూమ్, ప్రత్యేక వాష్ రూమ్, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక ప్లేట్లు, గ్లాసులు అందించాలన్నారు.ప్రతి భవిత కేంద్రంలో సరిపడా సిబ్బంది(సమ్మిళిత విద్యా బోధకులు) ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి గదులు పరిశీలించారు.. అందిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. పాఠశాలలో వృధాగా ఫర్నిచర్, బెంచీలు ఉండటంపై అసహన వ్యక్తం చేశారు. ఏర్పాట్లు చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్, బెంచీలను అవసరమైన పాఠశాలలకు తరలించాలని ఆదేశించారు. పిల్లలు కింద కూర్చోకుండా విధిగా బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాప్ ను తొలగించి పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉన్న వనరులను వృధాగా ఉంచకుండా వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆ తర్వాత డాక్టర్ స్ట్రీట్ లో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. స్కూల్ భవనం శిథిలావస్థకు చేరినందున.. మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అప్పటివరకు తాత్కాలికంగా ముకరంపురలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లోకి ఈ స్కూల్ ను తరలించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ తరగతి గదులు శిథిలావస్థకు చేరినందున తొలగించి.. పెద్ద భవనం నిర్మించాలన్నారు. భవనం చుట్టూ ప్రహరీ, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. స్మార్ట్ సిటీ కింద ఏ పాఠశాలల్లో ఎన్ని నిధులు ఖర్చు చేశారో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు.

తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు చెక్

మెడికవర్‌లో ప్రతినెల ఉచిత క్యాన్సర్ శిబిరం

మొదటి శిబిరంలో 186 మందికి పరీక్షలు పూర్తి

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :



క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే, మెరుగైన చికిత్స చేయడం ద్వారా వ్యాధి నుంచి త్వరగా బయటపడే అవకాశం ఉంటుందని హైదరాబాద్ మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అంకాలజిస్ట్ లు డా.అన్వేష్, డా.నీలేష్, డా.స్నేహ లు సూచించారు. స్థానికి మెడికవర్ ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన మొదటి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం 186 మంది క్యాన్సర్ సంబంధిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోగా, 26 మందికి పాజిటివ్ వచ్చినట్లు వెల్లడించారు. క్యాన్సర్ కేసుల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి నెల రెండో గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వైద్యులు తెలిపారు. కరీంనగర్‌లో బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. మహిళల్లో ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్ రావడం వ్యాధి తీవ్రతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఊబకాయం బారిన పడకుండా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా కొంతమందినైనా కాపాడాలనే ఉద్దేశంతో మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను నిర్వహిస్తోందని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్‌హెడ్ సంపత్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, పీఆర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా విద్యాబోధచేపట్టాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ ముక్రాంపురంలోని ఓల్డ్ హైస్కూల్ క్యాంపస్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్‌ను కలెక్టర్ చిత్రా మిశ్రా గురువారం పరిశీలించారు. అంతకుముందు డాక్టర్ స్ట్రీట్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆమె సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు.అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో లీకేజీలు, కిచెన్ షెడ్లు, తాగునీరు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను గుర్తించిన కలెక్టర్.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచి విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను ముక్రాంపురంలోని ఓల్డ్ హైస్కూల్ క్యాంపస్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు తరలించి, అక్కడే హాస్టల్ వసతితో పాటు తరగతుల నిర్వహణ, విద్యాబోధన కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.ఈ మేరకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కొద్దిరోజుల పాటు విద్యార్థులను జాగ్రత్తగా చూసుకుంటూ, తరగతులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యార్థులను తిరిగి అక్కడికి తరలించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్‌రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ఘనముక్కుల హై స్కూల్ మూసివేతను అడ్డుకున్న ఎబివిపి

వీణవంక , ప్రభాత వార్త: వీణ వంక మండలం లోని ఘనముక్కుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణముతో మూసివేసే ప్రక్రియను గురు వారం రాత్రి అదే గ్రామానికి



చెందిన ఎబివిపి ఆధ్వర్యములో అడ్డుకోవడం జరిగింది. ఈ విషయంపై మండల విద్యాధి కారి సుధా రాణి నీ కోరగా అలాంటి ఏమి లేదని తెలిపారు.

కరీంనగర్ వార్త

లాంచ్ గర్ల్స్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం విద్యార్థినుల కోసం నిర్వహించిన "లాంచ్ గర్ల్స్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్" విజయవంతమైందనీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్షి ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కోర్సుల ప్రథమ సంవత్సరం విద్యార్థినులు 735 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. డబ్ల్యూఈసీ కోఆర్డినేటర్ డా. బి.రాజనీ దేవి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. లాంచ్ గర్ల్స్ ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్ అసోసియేట్ దివ్య పర్ణంది మాట్లాడుతూ, మూడు సంవత్సరాల పాటు విద్యార్థినులకు కెరీర్ అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, నైపుణ్యాల అభివృద్ధి, మెంటారిషిప్, ఇంటర్న్‌షిప్‌లు ఉద్యోగ అవకాశాలపై శిక్షణ ఇస్తామని తెలిపారు.విద్యార్థినుల్లో జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సెల్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి, మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనూష, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.డి.శ్రీనివాస్ లు సూచించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, వ్యక్తిగత సమాచారం, ఆన్లైన్ ఖాతాల భద్రతను కాపాడుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులలో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు. "సైబర్ భద్రత మనందరి బాధ్యత అప్రమత్తతే ఆన్లైన్ మోసాలకు రక్షణ" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోస్టర్ ప్రజెంటేషన్, స్కిట్ ద్వారా సైబర్ సెక్యూరిటీపై సందేశాన్ని అందించారు. బలమైన పాస్వర్డ్ వినియోగం, అనుమానాస్పద లింక్ లను క్లిక్ చేయకపోవడం, ఓటీపీ లు, వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోకపోవడం, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించడం వంటి అంశాలను విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జె.అనిత, స్వరూప, అలేఖ్య, జి.రాజశేఖర్, ఎం.హరికృష్ణ, జె.కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే పాడి లక్ష్యం

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత

వీణవంక, ప్రభాతవార్త:

నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారము,అభివృద్ధి,సంక్షమమే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రధాన అజెండా అని వీణవంక మండల సీనియర్ బి ఆర్ ఎస్ నేత కామిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న,లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ ప్రతి సమస్యపై స్పందిస్తూ ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు.కానీ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రజా సమస్యలను పక్కకు పెట్టి కేవలం ప్రెస్ మీట్ లు, సోషల్ మీడియా ప్రచారానికే పరిమితమవుతానారని విమర్శించారు.ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలకు పనిచేయాల్సింది పోయి,రాజకీయ విమర్శలతో కాలంగడపడం సరికాదని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు తగవు

నువ్వు ఖమ్మంరెడ్డివి అయితే మేం కరీంనగర్ కౌశిక్‌రెడ్డి మనుషులం

కమలాపూర్ సభను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదు

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్,వైస్ చైర్మన్ జావేద్



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: కమలాపూర్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ సంయుక్తంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమలాపూర్ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనే వాస్తవాన్ని మాత్రమే ప్రస్తావించారని తెలిపారు. అదేవిధంగా కమలాపూర్‌లో ఉప్పల్ మండలంగా ప్రకటించాలని ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ అంశాలను వక్రీకరించి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, రైతులు, యువత, మహిళలు, దళితులు, బీసీలు, అభివృద్ధి, సాగునీరు, నిధులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల మద్దతుతో పనిచేస్తున్న నాయకులను వ్యక్తిగతంగా కించపరచే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని అన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా స్పందిస్తాయని హెచ్చరించారు. రాజకీయ విభేదాలు ప్రజా సమస్యల పరిష్కారానికే పరిమితం కావాలని, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పొనగంటి రాము, అజయ్ రావు, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము నరేష్, మంద రాజేష్, అజయ్ రావు, నవీన్ ఇతర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లు కూడా ఇవ్వాల్సిందే

బీజేపీ సీనియర్ నాయకులు పవన్ రెడ్డి



ఇల్లందకుంట, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన 420 హామీలలో భాగంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లను కూడా వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట మండల బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గత ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ రెండున్నరేళ్లు గడిచినా పెన్షన్ల పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా ప్రజలను మభ్యపెడుతోందని పవన్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించిన నేపథ్యంలో మీసేవ కేంద్రాలకు వెళ్లిన వృద్ధులు, బీడీ కార్మికులకు సంబంధించి దరఖాస్తు చేసుకునే ఆప్షన్ సైట్‌లో కనిపించడం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లో వృద్ధాప్య, బీడీ కార్మికుల వివరాల నమోదు కోసం ప్రత్యేకంగా ఎలాంటి కాలమ్ లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారా? లేదా? సైట్‌లో ఆప్షన్ కనిపించకపోవడానికి ఏమైనా సాంకేతిక సమస్య ఉందా? అనే విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని మట్ట పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ఆగస్టు 15 నుంచి పెన్షన్లను పెంచి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, వృద్ధులు, బీడీ కార్మికులకు కూడా పెంచిన పెన్షన్‌ను అందించాలని కోరారు. హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

జమ్మికుంట పట్టణం, మండలంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

500 మీటర్ల భారీ జెండాతో ర్యాలీ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;





హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు, జమ్మికుంట బీజేపీ మండల అధ్యక్షుడు దొంతరవేణ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని వావిలాల గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది విద్యార్థి, విద్యార్థినిలతో కలిసి గ్రామ ప్రజలతో కలిసి నాయకులు ,కార్యకర్తలతో అందరితో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీని జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని వావిలాల గ్రామంలో ప్రతి వాడవాడకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో 500 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ హాజరై ప్రసంగించారు.ఈసందర్భంగా కొలకాని రాజు, చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ మన జాతీయ జెండా కేవలం మూడు రంగుల వస్త్రం కాదని, ఇది మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రతీక, మన దేశ ఐక్యతకు చిహ్నం, కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతిరూపం అని కొనియాడారు;హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, మన దేశంపై ఉన్న గౌరవాన్ని, దేశభక్తిని ప్రపంచానికి చాటాలని,మన జెండాను గౌరవించడం అంటే మన దేశాన్ని గౌరవించడం. మన దేశాన్ని బలంగా, స్వచ్ఛంగా, అభివృద్ధి చెందిన భారతదేశంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ జావీద్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరుశురాం, తుర్పాటి చందన శంకర్, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, బత్తుల లక్ష్మన్, జీడి మల్లేష్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, జమ్మికుంట మండల బిజెపి ఇంచార్జ్ పుప్పాల రఘు, మాజీ జమ్మికుంట మండలాధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాగూర్, వావిలాల బూత్ అధ్యక్షులు మేడిపల్లి సమ్మయ్య, పాపక్కపల్లె బూత్‌అధ్యక్షులు మేరుగు శ్రీనివాస్, వావిలాల బిజెపి సీనియర్ నాయకులు వీరగొని రాజయ్య, బిజెపి జమ్మికుంట మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కంకణాల స్వరూప రాణి, అంకుశాపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమారస్వామి, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి పూల్లూరు ఈశ్వర్ , నాగపూరి విక్రం బిజెపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



హర్ ఘర్ తిరంగాతో మార్మోగిన కమలాపూర్

గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే నినాదం

కమలాపూర్‌లో బీజేపీ ర్యాలీ



కమలాపూర్: ప్రభాత వార్త:దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కమలాపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీకి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆకుల రాజేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వందలాది బైకులతో కూడిన ర్యాలీ మండలంలోని ప్రధాన రహదారుల గుండా సాగింది. కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకొని "భారత్ మాతా కి జై", "వందేమాతరం" నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశ ప్రజల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి భారతీయుడు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే నినాదంతో, ఒకే లక్ష్యంతో పని చేయాలన్నారు.ఈ దేశంపై ఎన్ని కుట్రలు జరిగినా, కుల మతాలకు అతీతంగా అందరం ఒక్కటిగా నిలిచి "ఇదే మా భారతదేశం" అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేస్తూ దేశభక్తిని చాటారు.

కళాకారుల బకాయిలు తక్షణమే చెల్లించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ కళాకారుల బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... పాత బిల్లులు చెల్లించకుండానే పండ్రాగస్టు కార్యక్రమాలకు కళాకారులను ఆహ్వానించడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, జాతరలు, ఉత్సవాల్లో కళా ప్రదర్శనలు ఇస్తూ తెలంగాణ సంస్కృతిని కాపాడుతున్న కళాకారుల కుటుంబాలు బకాయిల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. సుమారు రూ. 4 కోట్ల నుంచి రూ. 7 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు కళా సంఘాలు చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రకటించాలని కోరారు. ఈ నెలలోపే పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, భవిష్యత్తులో కార్యక్రమం పూర్తయిన నిర్దిష్ట గడువులోనే పారితోషికాలు చెల్లించే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కళాకారులకు పెన్షన్లు అందించి ప్రభుత్వం భరోసా కల్పించాలని ఆయన కోరారు.

నూతన గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా వెంకటరెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:వీణవంక మండలము లస్మక్కపల్లి గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షునిగా గోపు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా దాసారపు లిఖిల్.లు ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది.కాగా మిగతా కమిటీ నీ త్వరలోనే భర్తీ చేస్తామని మండల నాయకులు హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ ,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి,కొమ్మి డి రాకేష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ దాసారపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



జఫర్ ఖాన్ పేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మండలంలోని జఫర్ ఖాన్ పేట గ్రామంలో గురువారం ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే నిజారామారావు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు తిరిగినప్పుడు రోడ్లు లేక, స్కూల్ భవనాలు శిథిలావస్థలో ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు.ఈరోజు లక్షల రూపాయల నిధులతో పాఠశాల పునర్నిర్మాణం, కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు ఇండ్ల సంఖ్యతో సంబంధం లేకుండా గ్రామంలోని వీధులన్నింటికీ సిసి రోడ్లు పూర్తి చేశామన్నారు. రూ. 5.43 కోట్లతో మద్దెల వాగు బ్రిడ్జి పూర్తి చేయడమే కాకుండా, అప్రోచ్ రోడ్లకు అదనంగా మరో కోటి రూపాయలు ఖర్చు చేసి రవాణా కష్టాలను తీర్చామని తెలిపారు.ముత్తారం, మంథని వెళ్లే మంగపేట కూనారం టర్నింగ్ నుండి ముత్తారం వరకు రూ. 32 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేయించామని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే కూనారం పెద్దపల్లి రోడ్డుకు రూ. 14 కోట్లు, జఫర్ ఖాన్ పేట్ రింగ్ రోడ్డుకు రూ. 7 కోట్లు, శ్రీరాంపూర్ హెడ్ క్వార్టర్ సెంట్రల్ లైటింగ్‌కు రూ. 5.5 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారుఈ అభివృద్ధి పనుల స్నింటికీ ఆగస్టు 17న సుల్తానాబాద్ పర్యటనలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయని తెలిపారు అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గోదావరిఖని నుండి జాఫర్గన్ పేట మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గజానావేనా సదయ్య,స్థానిక సర్పంచ్ యాదగిరి జ్యోషన్న శ్రీనివాస్, తుల మనోహర్ రావు, దేవేందర్ రావు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ.250 కోట్ల ప్రజాధనం వృథా

అమిత్ షా సమాధానం చెప్పాలి

విద్యార్థులపై లాఠీచార్జ్, గ్యాస్ ప్రయోగం, కాల్పులపై వివరణ ఇవ్వాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, గ్యాస్ ప్రయోగం, కాల్పుల ఘటనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు హాజరై సమాధానం చెప్పాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ ఘటనలపై పార్లమెంట్‌లో స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను లేవనెత్తేందుకు పార్లమెంట్ వేదికగా ఉన్నప్పటికీ.. సంబంధిత మంత్రి సభకు హాజరై వివరణ ఇవ్వకపోవడం సరికాదని పేర్కొన్నారు.విద్యార్థులపై జరిగిన ఘటనలకు సంబంధించి తాము గత 20 రోజులుగా పార్లమెంట్‌లో ప్రశ్నలు లేవనెత్తుతున్నామని వంశీకృష్ణ తెలిపారు. లాఠీచార్జ్ ఎందుకు చేయాల్సి వచ్చింది? విద్యార్థులపై గ్యాస్ ఎందుకు ప్రయోగించారు? కాల్పులు జరపాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఈ ఘటనలకు బాధ్యులు ఎవరు? అనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. అయితే ఈ ప్రశ్నలకు స్పష్టత ఇవ్వకుండా కేంద్రం మౌనం వహించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగకపోవడం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని ఎంపీ పేర్కొన్నారు. సమావేశాల నిర్వహణకు అయ్యే ఖర్చంతా ప్రజలు చెల్లించే పన్నుల నుంచే వస్తుందని గుర్తుచేశారు. సుమారు రూ.250 కోట్ల ప్రజాధనం వృథా అవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల



సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించాల్సిన పార్లమెంట్ సమయం రాజకీయ ప్రతిష్ఠంభనకు గురికావడం బాధాకరమన్నారు.పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష సభ్యులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సభా సమయాన్ని వృథా చేయకుండా కీలక అంశాలపై చర్చ జరగాలని, ప్రజలకు సంబంధించిన సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు ముందుకు వస్తే చర్చ ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా పార్లమెంట్‌కు వచ్చి విద్యార్థులపై జరిగిన ఘటనలపై సమగ్ర వివరణ ఇవ్వాలని వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, తీసుకున్న చర్యలు, బాధ్యులపై చేపట్టిన చర్యలు తదితర అంశాలపై దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. విద్యార్థులపై బలప్రయోగం జరిగినట్లయితే దానికి బాధ్యత ఎవరిదో తేల్చాల్సిన అవసరం ఉందన్నారు.అమిత్ షా పార్లమెంట్‌కు రావాలి.. ప్రజలకు, దేశానికి జవాబు చెప్పాలి. విద్యార్థులపై జరిగిన ఘటనలకు బాధ్యత వహించాలి" అని వంశీకృష్ణ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ అత్యున్నత వేదికల్లో ఒకటని, అక్కడ ప్రజల తరఫున ఎన్నికైన సభ్యులు అడిగే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం తమ బాధ్యత అని అన్నారు. బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎంపీ తెలిపారు. విద్యార్థుల సమస్యను కేవలం రాజకీయ అంశంగా చూడకుండా మానవీయ కోణంలో పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించినప్పుడు వారిపై బలప్రయోగం చేయడం ఆందోళన కలిగించే విషయమన్నారు.పార్లమెంట్‌లో తమ గొంతును మరింత బలంగా వినిపిస్తామని, బాధితుల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సమాధానం లభించే వరకు పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు గురువారం రామగుండం తహసీల్దార్ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే వేతన సవరణ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలని, జీవో 25ను సవరించాలని కోరారు. 2003 ఉపాధ్యాయులకు జీవో 57 అమలు చేయడంతో పాటు రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల ఆరోగ్య పథకానికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు ప్రతి నెలా రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, ఉమామహేశ్వర్, రమేష్, వసుంధర, ప్రమీల, చంద్రశేఖర్, స్నేహలత, లావణ్య, లక్ష్మణ్‌కుమార్, ప్రశాంత్, దేవికతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఏజీపీ ఉప్పు రాజ్ కుమార్‌కు పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సీనియర్ న్యాయవాది, ఏజిపి ఉప్పు రాజ్ కుమార్ తండ్రి ఉప్పు లక్ష్మయ్య ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య టీఎస్ పి ఎస్ టెక్నికల్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేష్ పెద్దపల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పెద్దపల్లి జిల్లా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, మాదిగ మహాశక్తి రాష్ట్ర నాయకులు ఆసంపల్లి వాసు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ టీయూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, కాల్వ రమేష్ లెసెట్టి రాజు బుధవారం పరామర్శించారు. లక్ష్మయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏజీపీ ఉప్పు రాజకుమార్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితోపాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మామిడిపల్లి బాపయ్య, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.





జర్నలిస్టును పరామర్శించిన తోటి జర్నలిస్టులు

రూ.5వేల ఆర్థిక సహాయం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఏ బీ ఎన్ ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్టు పంది కుమార్ తండ్రి పంది వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులైన తోటి జర్నలిస్టులు గురువారం పరామర్శించారు. జర్నలిస్టు పంది కుమార్ ఇంటికి వెళ్లి వెంకటయ్య చిత్ర పటానికి తోటి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుమార్, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ తరఫున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ రమేష్, లైశెట్టి రాజు, కేతిరెడ్డి పవన్ రెడ్డి, ఇజ్జగిరి వెంకటేష్, శేఖర్, గంట రవి, మూల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల హామీలు వెంటనే అమలు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల సమితి డిమాండ్

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ అన్నారు. ఉద్యమంలో అనేక మంది కష్టనష్టాలను ఎదుర్కొని, జైలు జీవితాన్ని సైతం అనుభవించారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం, ఆర్థిక సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు రెండున్నర గుంటల ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణం, నెలకు ఇరవై ఐదు వేల రూపాయల పింఛన్, ఉచిత బస్సు, రైలు ప్రయాణం తదితర హామీలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఉద్యమకారుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తే, వివిధ ఉద్యమ సంఘాలను సమన్వయం చేసుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునిగా బంగారి రమేష్

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త:



సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ ను సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బంగారి రమేష్ ను ఏకగ్రీవంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ సర్పంచుల సమస్యలపై కృషి చేస్తానని బంగారి రమేష్ అన్నారు.

మత్స్యకారుడుడి చిక్కిన భారీ చేప

బోయిన్‌పల్లి ప్రభాతవార్త: కొల కాని అనిల్‌కు వరద కాలువలో 38 కిలోల భారీ చేప వలకు చిక్కడం చాలా సంతోషకరమైన విషయం అని కొల కాని అనిల్ వరద కాలువలో చేపలు పడుతుండగా భారీ చేప వాళ్లకు చిక్కింది అని మత్స్య కారుడు ఆనందం వ్యక్తం చేశారు.



గర్శకుర్తి మండలం ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



గర్షకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు గురువారం రోజున గర్షకుర్తి గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును గంగాధర ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....చొప్పదండి నియోజకవర్గం లోని గర్షకుర్తి గ్రామాన్ని మండల కేంద్రముగా ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా గ్రామస్తులు కోరుకుంటున్నట్లు తెలిపారు అసెంబ్లీలో తీర్మానం చేసే సమయంలో తప్పకుండా గర్షకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు గర్శకుర్తి గ్రామాన్ని చేనేతహబుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గర్శకుర్తికి ఆహ్వానించి ఇక్కడ చేనేత కార్మికులకు మరింత ఆర్థిక చేయూత ఇవ్వడానికి కృషి చేస్తామని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,సర్పంచ్ చిందాం ఆంజనేయులు, గుండా రాజేశ్నా, చిప్ప చక్రపాణి, దూస రాజమోళి, అనాల్దాస్ శ్రీనివాస్,కొలిపాక రాజు, మల్లికార్జున్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

బూత్ అధ్యక్షుని అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిని మల్లేశం

చొప్పదండి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండలంలోని 129వ బూత్ అధ్యక్షులు, ఆర్నకొండ గ్రామంలోని 12 వ వార్డు సభ్యులు కుక్కల అంజయ్య అనారోగ్యంతో మరణించగా అంతిమయాత్రలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పాల్గొని అంజయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇలాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని, ఆ లోటుని ఎవరు భర్తీ చేయలేరని తెలిపారు అంజన్న కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగిలి మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భక్తులు లక్ష్మీనారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సంఘు నరేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గొల్లగట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సారయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం, మండల కార్యదర్శి కాగిత సాయి, సోషల్ మీడియా మండల కన్వీనర్ గుండె వెంకటేష్‌బూత్ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, చాతర్ల శ్రీనివాస్ జక్కుల అంజప్పాలోజు వెంకటరమణ దుసంత్ రెడ్డి, గుంట ఐలయ్య, ఒరుగుల తిరుపతి, శ్రీకాంత్ తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ

జాతీయ జెండాతో పట్టణంలో వాడ వాడన ప్రదర్శన



చొప్పదండి,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంలో 200 మీటర్ల భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం హాజరై ర్యాలీని విజయవంతం చేశారు. కార్యక్రమ ఇంచార్జిగా ఒ బి సి రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు పాల్గొని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి, జాతీయ సమైక్యతా భావంతో జాతీయ జెండాకు గౌరవం ఇవ్వాలని, హర్ ఘర్ తిరంగా స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పట్టణ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు చొప్పదండి పట్టణ బీజేపీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు సంగ నరేష్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ చల్ల అనుష్, మంచికట్ల మల్లేష్, పెంచికల రమాదేవి, గంగు సంపత్, మనీష్ రెడ్డి, అమరగొండ తిరుపతి, అశోక్, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం సమరసింహారెడ్డి, అనుకరి సాయి కృష్ణ, అర్ధవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్, ఎండి ఆసిఫ్, జాగిరి రాజేందర్, బొడిగె ఆదిత్య, రాజ్ కుమార్, శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే చొప్పదండి పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత నోట్ బుక్ లను మల్యాల, ముత్యంపేట సర్పంచులు జయ, ఆదిరెడ్డి లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా, ప్రతి విద్యార్థికి 12 నోట్ బుక్స్ చొప్పున అందజేశారు, కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోతె శివరామకృష్ణ , బిజెపి నాయకులు బోట్ల ప్రసాద్ పాల్గొన్నారు,

శ్రీరామ హృదయ కలష పూజ

రామడుగు, ప్రభాతవార్త: మండలంలోని షానగర్, పందికుంటపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ హృదయ కలష పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి 70 తిరునక్షత్ర మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని నిర్వహించే ఈ కార్యక్రమం గ్రామంలో వీధిలో వైభవంగా ఊరేగించి అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఇంటి నుంచి పూలు పళ్ళు శ్రీరామ నామంతో కలశానికి బియ్యం సమర్పించారు. అనంతరం బియ్యం ప్రసాదాలు గ్రామంలోని అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షానగర్ సర్పంచ్ గునుకొండ శైలజ, పందికుంటపల్లి, కిష్టాపూర్ సర్పంచ్ లు దయ్యాల లత, వేల్పుల మధు, శ్రీరామ కలష రామడుగు మండల బాధ్యులు, వెలిచల మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్రావు, మాజీ సర్పంచులు సైండ్ల నర్సింగ్, గునుకొండ అశోక్ కుమార్, దయ్యాల లత, మాజీ ఎంపిటిసి లు సైండ్ల సువర్ణ, కటకం రాజిరెడ్డి, దయ్యాల వీరమల్లు, చిరుత అంజయ్య, సైండ్ల తిరుపతి, పర్లపెల్లి సురేష్, కొత్త అనిల్, పెంటి శంకర్, జంగిలి రాజిరెడ్డి , బిర్లా వినోద్, పురం శెట్టి లక్ష్మణ్, నిట్టి కనకయ్య, బైరి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



నిత్య జనగణమణకు ఐదేళ్లు

దేశభక్తికి చిరునామాగా ఆర్నకొండ గ్రామం

వ్యవస్థాపకులుజన్నారపు శ్రీనివాస్



చొప్పదండి,ప్రభాతవార్త:దేశభక్తి అంటే కేవలం ఆగస్టు 15, జనవరి 26న మాత్రమే కాదు, అది ప్రతిరోజూ మన శ్వాసలో ఉం డాలని నిరూ పిస్తు న్నారు కరీంనగర్ జిల్లా చొప్పదండి మం డలం ఆర్న కొండ గ్రామస్తులు. ఆ గ్రామంలో ఉదయం 8:30 గంటలు అయిందంటే చాలు మైకులో జనగణమన జాతీయ గీతం మారుమోగుతుంది. వీధిలో వెళ్లే బాటసారుల నుంచి పనుల్లో ఉన్న రైతులు, వ్యాపారుల వరకు ఎక్కడివారక్కడే నిలబడి జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. ఈ అద్భుతమైన సాంప్రదాయం నేటితో విజయవంతంగా ఐదేళ్ల పూర్తి చేసుకుంది.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జరిపిన స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ 2022 ఆగస్టు 13న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆలోచన నాటింది అశోక్ ఆదిత్య యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్నారం శ్రీనివాస్. దీనికి గ్రామంలోని కొందరు దాతల ఉదారతతో ప్రత్యేక మైక్ సెట్ ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు బస్ స్టాండ్ కూడలిలో ప్రతిరోజూ ఉదయం 8:30 గంటలకు జాతీయ గీతం విన్పించడం ఆనవాయితీగా మారింది. గ్రామం మొత్తం ఏకమై నిత్యం జనగణమన ఆలపిస్తూ గౌరవించడం నిత్యకృత్యమైంది.ఆర్నకొండ గ్రామ ప్రజలకు ఉదయాన్నే జాతీయ గీతం పాడటం అనేది వారి దినచర్యలో ఒక అంతర్భాగంగా మారిపోయింది. స్వతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవాలను ఏటా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించే ఈ ఊరిలో, ఈ నిత్య జనగణమన కార్యక్రమం ఊరి ప్రజలలో జాతీయ స్ఫూర్తిని, ఐక్యతను నిరంతరం రగిలిస్తోంది. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు ఎంతో బాధ్యతగా ఈ సాంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ గ్రామం చూపిన బాట నేడు ఎంతో మందికి, అనేక గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఐదేళ్లుగా నిరంతరాయంగా సాగుతున్న ఈ దేశభక్తి యజ్ఞం మరింత కాలం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.

మన జెండా మన గౌరవం

బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ యాదవ్

రామడుగు, ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం నుండి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ మన జెండా మన గౌరవం ప్రతి ఒక్కరు కుల మత బేధం లేకుండా జాతీయ భావాన్ని , దేశ భక్తి ని పెంపొందించుకోవా లని అన్నారు.ప్రతి ఒక్కరికి దేశం పట్ల,సమాజం పట్ల గౌరవంగా ఉండలని సూచించారు.ప్రతి ఇంటి మీద జాతీయ జెండాలను కట్టుకోవాలాని సూచించారు. దేశ భక్తి ని పెంచడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,గుంట అశోక్,మండల ఉపాధ్యక్షుడు మాదం శివ,నాయకులు బద్ధం లక్ష్మారెడ్డి, దయ్యాల రాజు, జంగిలి కరుణాకర్, సీనియర్ దయ్యాల వీరమల్లు,తడగొండ అశోక్,గోపు అనంత రెడ్డి, బండారి శ్రీనివాస్, ఎడవెల్లి లక్ష్మణ్,బీర్ల వినోద్,శ్రీకాంత్, వేముల రమేష్,పురంశెట్టి మల్లేశం,వంచ మనోజ్, కడారి శ్రీనివాస్, దైవల తిరుపతి, బుర్ర శ్రీధర్,ఎగుర్ల ఎల్లయ్య, పెంచాల అంజి,వెంకటేశం,రామకృష్ణ, లంక నర్సింగమ్ తదితరులు పాల్గొన్నారు.



తీజ్ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయలకు వేదికని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండాలో తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తీజ్ పండుగ బంజారా సమాజం గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించే ముఖ్యమైన పండుగ అన్నారు. బంజారా మహిళలు, యువతులు ఎంతో భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను జరుపుకోవడం అభినందనీయమన్నారు. బంజారా సంస్కృతి, కళలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తీజ్ వేడుకల్లో భాగంగా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా దుస్తులు ధరించి తీజ్ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పండుగ సందర్భంగా తండాలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు నరేష్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యం, బండ నర్సయ్య, గుడి చైర్మన్ రాజు నాయక్, లకవత్ రాజు, అవినాష్ , మహిళలు, అమ్మాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ప్యూరిఫైడ్ వాటర్ యంత్రాల వితరణ

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం కోసం నాలుగు ప్యూరిఫైడ్ వాటర్ యంత్రాలను కేంద్రాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గురువారం విరాళంగా అందజేశారు.. మండలంలో రామన్నపేట. చందుర్తి, మూడపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో శుద్ధ జల కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పద్మజారాణి మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో ఈ యంత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు విన్నపం మేరకు ఈ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లను అందజేశారు. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాట్ లను అందజేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు. ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పులి సత్యం. పోత రాజు భారతి నగేష్. చిలుక మల్లేశ్వరి అంజిబాబు స్టేట్ బ్యాంక్ సిబ్బంది సాహిత్య గ్రామస్తులు. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే తమ పాలకవర్గం తొలి ప్రాధాన్యం

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికే తమ పాలకవర్గం తొలి ప్రాధాన్యం ఇస్తుందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణ రూపురేఖలు పూర్తిగా మార్చివేస్తామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. పట్టణంలో రూ. 4.20 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణ పనులను గురువారం ఆయన స్థానిక వార్డుల్లో అధికారులతో కలిసి విస్తృతంగా తనిఖీ చేశారు.ముఖ్యంగా 12, 13, 15, 25వ వార్డుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ నిధులతో పనులు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. వర్షాకాలంలో కాలనీలు జలమయం కాకుండా, దోమల వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పనులను వేగవంతం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని, నిధుల వినియోగంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు.నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి వార్డును సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, మూడపల్లి నీలమ్మ, ఇంజనీరింగ్ అధికారులు ఏఈ అనన్య, టిపో అన్వేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలుగా జయశ్రీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట బిజెపి మండల మహిళ మోర్చా అధ్యక్షురాలుగా తీగల జయశ్రీ నియమించినట్లు మండలాధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నాగారం గ్రామానికి చెందిన జయ శ్రీ పార్టీ అభివృద్ధి కోసం బలోపేతం కోసం చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం రెండోసారి ఆమెకు అధ్యక్ష పదవిని కట్టబెట్టిందన్నారు ఈ బాధ్యతతో తాను మరింత పార్టీ బలోపేతానికి కృషిచేసి, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. నియామక పత్రం అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి జయశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి జలందర్, మండల ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, చీకటి మధు సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు, తీగల రవీందర్ గౌడ్, చల్ల జితేందర్ రెడ్డి, గొట్టే మహేశ్వరి, పొన్నం లక్ష్మి, చౌటుపల్లి సరళ, పొన్నం మహేష్, పిల్లి వెంకటేష్,చౌటపల్లి వెంకటి, మోత్కు భాను, అజయ్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్య్ర ఉద్యమంలో మహనీయుల పాత్ర మరువలేనిది

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్



బోయిన్ పల్లి-ప్రభాతవార్త: భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర సమరయోధులు మహనీయులు ఎంతో గాను పోరాటం చేయడం వల్లనే భారతదేశానికి స్వాతంత్రం వచ్చింది అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొని మాట్లాడుతూ ఎంతోమంది మహనీయులు స్వాతంత్ర్య ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటివాళ్ళు దేశం కోసం పనిచేసిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

మహోన్నత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండల కేంద్రం లో యువత తో సమావేశం అయిన యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమి రెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర ఉద్యమం లో ఎంతో కృషి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

వేములవాడ వార్త



బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు రామచంద్రం సస్పెన్షన్

చందుర్తి.ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఉపాధ్యాయుడు రామచంద్రంను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖాధికారి (డీఈఓ) మొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. బండపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి. ఇంగ్లీష్ టీచర్ రామచంద్రం మధ్య ఘర్షణ జరగడంతో ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది.ఈ ఘటనపై విచారణ అధికారిగా ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారిని నియమించగా విచారణ నివేదికను జిల్లా విద్యాధికారికి అందజేయగా ప్రాథమిక విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ క్రమశిక్షణా చర్య తీసుకున్నట్లు జిల్లా విద్యాధికారి వెల్లడించారు. ఉపాధ్యాయుల మధ్య చోటుచేసుకున్న ఈ ఘర్షణ పాఠశాల పరువుకు, విద్యార్థులపై పడే ప్రభావానికి కారణం కావడంతో శాఖాపరంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని జిల్లా విద్యాధికారి తెలిపారు,

వరి నాటు వేసిన విద్యార్థులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 7వ, 8వ తరగతి విద్యార్థులు గురువారం గ్రామంలోని పలువురు రైతువ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. పొలంలో రైతులు వరి నాటు వేసే ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన విద్యార్థులు రైతులను పంట సాగుకు సంబంధించిపలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొలంలోకి దిగి నారు పంచి, వరి నాటు వేస్తూ వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్‌ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు అనుభవాత్మక విద్య కూడా అవసరమన్నారు. తరగతి గదులకు మాత్రమే పరిమితంకాకుండా బయటి ప్రపంచాన్ని పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రాల పర్యటన ఏర్పాటు చేశామన్నారు. మనం తినే బియ్యం ఎలాపండుతుంది, రైతు ఎంత కష్టపడుతాడు అనే విషయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారన్నారు. రైతే దేశానికి వెన్నుముక అనే భావన విద్యార్థులకుఅవగాహన అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి మనసున్న అన్నను కోల్పోవడం బాధాకరం

దాతృత్వానికి మారుపేరు జోగినపల్లి శీనన్న

మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్



బోయిన్‌పల్లి ప్రభాత వార్త:బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన జోగినపల్లి శ్రీనివాసరావు ,అకాల మరణం ఎంతో కలిచివేసిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.ఆయన స్వయాన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి బావమరిది.బోయినపల్లి మండలంలో ఆయన సేవలు చిరస్మరణీయం అని,ఎంతోమందికి ఆయన దాతృత్వాన్ని చాటుకుని గొప్ప మనసున్న వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి అకాల మరణం చెందిన పట్ల, వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అర్జీ3 డివిజన్ ఓసీపీ2లో పనులను అడ్డుకున్న రాజపూర్ నిర్వాసితులు

పరిహారం చెల్లింపులో అన్యాయం చేస్తున్నారంటూ ఆందోళన

క్వారీ వద్ద బైఠాయింపు నిలిచిన ఓబీ ఉత్పత్తి పనులు

రామగిరి ప్రభాతవార్త





రామగుండం అర్ జీ3 డివిజన్ ఓసీపీ2 ప్రాజెక్టులో జరుగుతున్న బ్లాస్టింగ్‌తో పాటు ఓబీ ఉత్పత్తి పనులను రాజపూర్ గ్రామ భూ నిర్వాసితులు గురువారం అడ్డుకున్నారు. తమకు న్యాయమైన పరిహారం చెల్లించకుండా సింగరేణి, రెవెన్యూ అధికారులు ఇళ్ల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రాజెక్టు క్వారీ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు.రాజపూర్ గ్రామంలో నిర్మించిన ఇళ్లకు పరిహారం చెల్లించకుండా ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం అన్యాయమని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 70 ఏళ్ల క్రితం నుంచి గ్రామంలో ఉన్న నివాసాలకు సైతం ఎలాంటి పరిహారం ఇవ్వబోమంటూ నోటీసులు జారీ చేయడం తమను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు.ఓసీపీ2 విస్తరణలో భాగంగా తమ ఇళ్లు, వ్యవసాయ భూములు, నివాస స్థలాలను సింగరేణి యాజమాన్యం తీసుకున్నప్పటికీ, కొంత భాగానికి మాత్రమే పరిహారం చెల్లించిందని నిర్వాసితులు ఆరోపించారు. ఒకే గ్రామానికి చెందిన నిర్వాసితులందరికీ సమానంగా పరిహారం అందించాల్సి ఉండగా, కొందరికి మాత్రమే పరిహారం చెల్లించి మిగిలిన వారిని విస్మరించడం ఏ విధమైన న్యాయమని వారు ప్రశ్నించారు.ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం తీరుపై నిర్వాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించి, ఇళ్లు, భూములకు న్యాయమైన పరిహారం చెల్లించే వరకు ప్రాజెక్టు పనులను కొనసాగించనివ్వబోమని స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు, సంబంధిత అధికారులు ఘటన స్థలానికి చేరుకుని నిర్వాసితులతో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. అయితే తమ సమస్యలపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని నిర్వాసితులు తేల్చిచెప్పడంతో అధికారులు వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారు ససేమిరా అంటూ ఆందోళన కొనసాగించారు.నిర్వాసితుల ఆందోళనతో అర్జీ3 డివిజన్ ఓసీపీ2లో ఓబీ ఉత్పత్తి పనులకు కొంతసేపు ఆటంకం ఏర్పడింది. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నిర్వాసితులు హెచ్చరించారు.

బుధవారం పేట సబ్ స్టేషన్ లో 8 ఎంవిఏ పిటిఆర్

ఏర్పాటుపై మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పిటిసి



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం బుధవారం పేట (రామయ్యపల్లి) సబ్ స్టేషన్‌లో 5 ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ కు బదులుగా 8 ఎంవిఏ సామర్థం గల ట్రాన్స్ ఫార్మర్ పెంచి లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలను పరిష్కరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.వర్షభావ పరిస్థితులు లను దృష్టిలో ఉంచుకొని లో వోల్టేజ్ తో రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోయి ఆర్థికంగా నష్టపోతున్నామని ఆదివారంపేట రామయ్యపల్లి, లద్నాపూర్ రైతులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి శ్రీధర్ బాబు లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని మంథని డివిజన్ విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యుత్ అధికారులు వెంటనే సబ్స్టేషన్ లో సామర్థ్యాన్ని పెంచి లోడ్ సమస్యలను రాకుండా చర్యలు తీసుకోవడం తో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, మరియు విద్యుత్ అధికారులకు రైతుల పక్షాన మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల సమస్యల పై స్పందించిన గ్రామ పాలకవర్గం

సింగరేణి సహకారంతో ఎర్రచెరువు కట్ట పై ముళ్లపొదల తొలగింపు

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని ఎర్రచెరువు కట్ట చుట్టూ పెరిగిన ముళ్లపొదల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రైతులు గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ దృష్టికి తీసుకెళ్లారు.రైతుల సమస్యను తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి, సింగరేణి ఆర్ జి1 జిఎం డి. లలిత్ కుమార్, పైదేశ్వేర్ ను కలిసి సమస్యను వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎర్రచెరువు కట్ట పరిసరాల్లోని ముళ్లపొదలను తొలగించేందుకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో జెసిబి తో చర్యలు చేపట్టారు.దీంతో గ్రామ సర్పంచ్ సుంకరి మహేందర్ కొబ్బరికాయ కొట్టి జెసిబి తో గురువారం పనులు ప్రారంభించారు. ఎర్రచెరువు కట్ట చుట్టూ ఉన్న ముళ్ళ పొదలను, పరిసరాలు శుభ్రంగా మారడంతో రైతులకు రాకపోకలకు ఇబ్బందులు తొలగి పోయాయి. రైతుల సమస్యను వెంటనే గుర్తించి సింగరేణి యాజమాన్యం సహకారంతో పరిష్కారం చూపిన గ్రామ సర్పంచ్ సుంకర మహేందర్, ఉప సర్పంచ్ వాసినేని వినోద సత్యనారాయణ మరియు గ్రామ ప్రజా ప్రతినిధులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆయిషా నిషాత్, వార్డు సభ్యులు గోసిక నర్సయ్య, గోసిక విజయ్, దేగ సందీప్, నీలం శ్రీనివాస్, గుమ్మడి మల్లయ్య, సుందిళ్ల కనకతార, సుందిళ్ల శారదతో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం



రామగిరి ప్రభాతవార్త రామగుండం3 ఏరియా లోని సి.హెచ్.పి నందు డి.జి.యం గా విధులు నిర్వహిస్తూ రామగుండం1 ఏరియా ఇంజినీర్ గా బదిలీ పై వెళ్తున్న కాశీ విశ్వేశ్వర రావు ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మోహన్, వివిధ విభాగాల అధిపతులు గురువారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీమన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఉదయ భాస్కర్, విభాగాధిపతులు రాజా రెడ్డి, బి.టి.మురళీ కృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, అప్సర్ పషా, రవిచరణ్, ఆసిఫ్ యాసిన్, ప్రకాష్ , మేఘన, డివై పియం వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

యువతీ ప్రాణం కాపాడిన వారిని సన్మానించిన ఏసీపీ

మంథని ప్రభాతవార్త :



మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ బొక్కల వాగులో గొర్రెల కాపరి అయినా పర్శవేనా రాజు గొర్రెలను తరలిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదం లో రాజు మరణించగా వారి కూతురిని అక్కడే ఉన్న అంకం శేఖర్, ఆకుల అరవింద్ అనే ఇద్దరు యువకులు వారి ప్రాణాలకు తెగించి వాగులో దిగి ప్రాణాలు కాపాడిన ఇద్దరిని గురువారం గోదావరి ఖని ఏసీపి కార్యాలయంలో ఏసీపీ మడత రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న సందర్భంలో వ్యక్తులను కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో మంథని సీఐ స్వామి, ఎస్సై, మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

మంథని వార్త



అవయవ దానంపై అందరికీ అవగాహన కలిగి ఉండాలి

జెఎన్టియు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్



రామగిరి ప్రభాతవార్త:అవయవ దానం సమాజానికి ఎంతో ముఖ్యమని అవయవ దానం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అన్నారు.ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా గురువారం పన్నూరు గ్రామంలో గల మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమంకు జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ అవయవదానం సమాజంకు ఎంతో ముఖ్యమని అవయవ దానాలు అందరూ చేయాలని నిప్పుకో మట్టికో వృధాగా పోకుండా అవయవదానం నేత్రదానాలు చేసి మరో ఇద్దరికి చూపును ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సదాశయ ఫౌండేషన్ సలహాదారులు నూక రమేష్ మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, జేఎన్టీయూ పిడి కృష్ణారెడ్డి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తా

-మాజీ ఎమ్మెల్యే దాసరి

కాల్వ శ్రీరాంపూర్: ప్రభాతవార్త:



బిఆర్ఎస్ కార్యకర్తల కు అండగా ఉంటానని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూగత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి ధ్వంసం చేసి, అదే పాత బ్రిడ్జికి కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుడితో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఈ విషయాన్ని పరిశీలించేందుకు అక్కడికి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని పేర్కొన్నారు.బాధ్యత గల పోలీసులు వాస్తవం ఏంటో పూర్తిగా పరిశీలించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. పోలీసుల అత్యుత్సాహం పనికిరాదని ఆయన తెలిపారుకార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనేఉపసంహరించుకోవాలని, పోలీసులను కోరారుఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ సంపత్ యాదవ్, గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన జూపల్లి సందీప నాయకులు బోయిని రాజమల్లు, దొమ్మడి శ్రీనివాస్, జూకంటి అనిల్, లుఉన్నారు.

మీసేవలో దరఖాస్తు.. ధ్రువపత్రం చేతికి

తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

పేపర్‌లెస్ విధానంలో విద్యార్థులకు సులభతరమైన సేవలు



గొల్లవల్లి, ఆగస్టు 13 (ప్రభాతవార్త): పేపర్‌లెస్ విధానాన్ని ప్రోత్సహించడంలో భాగంగా విద్యార్థులకు అవసరమైన వివిధ ధ్రువపత్రాల సేవలను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇకపై కులం, ఆదాయం, నివాసం, ఫ్యామిలీ మెంబర్ తదితర ధ్రువపత్రాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పదేపదే తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీసేవ కేంద్రాలు, మొబైల్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.ఆన్‌లైన్‌లోనే పరిశీలన.. ఆమోదంమీసేవలో దరఖాస్తు స్వీకరించిన అనంతరం సంబంధిత రెవెన్యూ అధికారుల లాగిన్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో పరిశీలన, ఆమోద ప్రక్రియ కొనసాగుతుంది. జీపీవో, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, తహసీల్దార్ స్థాయిల్లో అవసరమైన పరిశీలన, ఆమోదం పూర్తయిన అనంతరం ధ్రువపత్రం జారీ అవుతుంది. అనంతరం మీసేవ ద్వారా ధ్రువపత్రాన్ని పొందే అవకాశం ఉంటుంది.డిజిటల్ సంతకంతో ధ్రువపత్రాలు జారీ కావడంతో భౌతిక పత్రాలపై ఆధారపడాల్సిన అవసరం కూడా తగ్గుతోంది. దీంతో ప్రభుత్వ కార్యాలయాల్లో రద్దీ తగ్గడంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కానున్నాయి.

ఫ్యామిలీ మెంబర్ ధ్రువపత్రం కూడా మీసేవలోనే

విద్యార్థులు, తల్లిదండ్రులకు అవసరమైన ఫ్యామిలీ మెంబర్ ధ్రువపత్రం సేవను కూడా మీసేవ ద్వారా పొందే అవకాశం జూలై 25 నుంచి కల్పించారు. దీంతో ఈ సేవ కోసం కూడా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

ఈ విధానం వల్ల ధ్రువపత్రాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పదేపదే రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. మీసేవ కేంద్రం లేదా మొబైల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఆమోదం ఇస్తారు. ఆమోద ప్రక్రియ పూర్తయిన తర్వాత ధ్రువపత్రాన్ని మీసేవ ద్వారా పొందవచ్చు.విద్యార్థులు తమకు అవసరమైన ధ్రువపత్రాలను ముందుగానే దరఖాస్తు చేసుకుని విద్యా ప్రవేశాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర ప్రభుత్వ పథకాలకు వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధ్రువపత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి నేరుగా రావాల్సిన అవసరం లేదు. మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో పరిశీలించి ఆమోదిస్తారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేసేందుకు మీసేవ కేంద్రాల నిర్వాహకులకు, రెవెన్యూ సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేశాం.

-తహసీల్దార్ ఎండి మజీద్

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్నె విశ్వనాథం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.పెగడపల్లి నుంచి నామాపూర్, మ్యాటర్ మ్యాకవెంకయ్యపల్లి, రాజారాంపల్లి, కీచులాటపల్లి, ఎల్లాపూర్, ఏడుమోట్లపల్లి మీదుగా వెంగళాయిపేట వరకు యాత్ర సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువజనులు, మహిళలు, కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మతతత్వాన్ని ప్రోత్సహిస్తూ కుల, మతాల మధ్య చిచ్చుపెడుతోందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు.'బీజేపీ హటావో.. దేశ్ కీ బచావో' నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోనుగురి హనుమంత్, మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, మండల సహాయ కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, నాయకులు ఎండీ హీనా ఫిరోదాస్, ఎండీ సైనా, ఎండీ ఆయేషా, బొల్లె లక్ష్మీరాజం, సిగిరి రాజ్‌కుమార్, ఆత్మకూరు రాజేష్, సుంకె ప్రకాష్, మోనుగురి గంగ నర్సయ్య, రాజం, మల్యాల ఎర్రయ్య, తాటిపాముల పెద్ద రాజేశం తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఎంతోకాలంగా అపరిస్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు సమీపిస్తున్న ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నిలబెట్టుకోవడం లేదన్నారు. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. హమాలి కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేసి ఉచిత వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వంచే 55 సంవత్సరాలు కార్మికుల అందరికి ప్రతి ఒక్కరికి రూ. 6,000 పింఛను ఇవ్వాలని, ఇండ్లు లేని హమాలీ కార్మికుల అందరికి ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి 120 గజాల స్థలంలో ఇల్లు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం ఉపాధ్యక్షులు రాచపల్లి సారయ్య, రాచపల్లి శంకర్, కొడిమెల వెంకటేష్, మోరె మహేష్, రాచపల్లి లింగయ్య, కనకం రాజు, ప్రభాకర్, శ్రవణ్ కుమార్, ప్రభు, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి,ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన దక్షిణ మధ్య రైల్వే

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

దక్షిణ మధ్య రైల్వే సంస్థ వారు రైల్వే లైన్ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా లెవల్ క్రాసింగ్ లైన్ ల వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ్, రోడ్డు అండర్ బ్రిడ్జి, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లను ఏర్పాటు చేయుటకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా కాజీపేట బల్లహ్ష సెక్షన్ ల మధ్య లిది.20 కి.మీ 332/2820 జమ్మికుంట మడిపల్లి క్రాస్ !! లిది 25, కి.మీ..323/1214 పాపయ్యపల్లి గ్రామాలు, జమ్మికుంట మండలం, కరీంనగర్ జిల్లాలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) అలైన్మెంట్ కొరకు పరిశీలన చేశారు. దీనికి సంబందించిన ఆయా డిపార్ట్మెంట్స్ అధికారులకు, రెండు గ్రామాల పెద్దలు, రైతులకు అలైన్మెంట్ గురించి వివరించడం జరిగింది.అలాగే ప్రజల సలహాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సుందర్, రోడ్ సెక్టార్ ప్రాజెక్టు రైల్వే భూ సేకరణ నిపుణులు పి దేవరాజు, ఆర్డీవో జల కుమారి, జమ్మికుంట తాసిల్దార్ గడ్డం సుధాకర్, గిర్దావర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ,ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఇరిగేషన్ మిషన్ భగీరథ అధికారులు,పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్, జిపిఓ లు శ్రవణ్ ప్రతాపరాజు రైతులు, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తా

-రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం ప్రభుత్వ పక్షాన కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డ్ లో నిర్మించనున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అంబేద్కర్ భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో షాపింగ్ కాంప్లెక్స్ కోసం వినియోగిస్తారని, పైన రెండు అంతస్తులు విద్యార్థుల చదువు కోసం ఉపయోగపడేలా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. రానున్న పుష్కరాల కోసం ప్రభుత్వం రూ .117 కోట్లు కేటాయించిందని, వాటిలో ధర్మపురి క్షేత్రంలో రూ.37 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే టి యు ఎఫ్ ఐ డి సి నిధులకు సంబంధించి రూ.15 కోట్లతో అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ధర్మపురి, ప్రభాతవార్త

మండలంలోని రాయపట్నం గ్రామ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందేలపై గురువారం పోలీసులు దాడి నిర్వహించారు. కొందరు వ్యక్తులు కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో సీఐ ఆదేశాలతో ఎస్ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సదాకర్ తెలిపారు.మరికొందరు అక్కడి నుంచి పారిపోగా వారిని సైతం పట్టుకుంటామని ఆయన తెలిపారు.దాడిలో ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక కారు, రూ.1,000 నగదును స్వాధీనం చేసుకోగా, అక్రమ కోడిపందేలు,జూద కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు

కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలోని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సోదరుడు దేవరకొండ మురళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మురళి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దేవరకొండ నరసింహచారి, రాజయ్య, దశరథరెడ్డి,వంగపల్లి శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



చరిత్రకు సాక్ష్యం.. శిల్పకళకు నిలయం

శ్రావణంలో భక్తులతో కళకళలాడుతున్న రామగిరి
ఖిల్లాశిల్పకళా వైభవం.. ఆధ్యాత్మిక పరిమళం
నాటి రాజుల కోట.. నేటి పర్యాటక ఆకర్ష ణ
చరిత్ర చెబుతున్న రాతికట్టడాలు.. భక్తిని చాటుతున్న ఆనవాళ్లు
కాకతీయుల కళావైభవానికి నిలువెత్తు నిదర్శనం
ఏటా ఏటా పెరుగుతున్న భక్తుల సందడి

రామగిరి ప్రభాతవార్త : దుర్గం అద్భుత కళా సంపదకు నిలువెత్తు నిదర్శనం నాటి శిల్పుల నైపుణ్యానికి తార్కాణం ఆహ్లాదపరిచే ప్రకృతి రమణీయ దృశ్యాలు ఓవైపు ఉల్లాసాన్ని పంచే సెలయేటి గలగలలు అబ్బురపరిచే కళాఖండాలు మరోవైపు రాజుల ఏలుబడిలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లా ప్రాచీన కళావైభవాన్ని చాటుతూ నేటికీ పర్యాటకులను అలరిస్తూ విరాజిల్లుతోంది కాకతీయుల కాలం శిల్ప కళాపోషణకు పెట్టింది పేరుగా ఉండేది వీరి పాలనలో నే రామగిరి దుర్గం పై అపురూప కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది లక్ష్మణుడు, ఆంజనేయుడితోపాటు సీత సమేతుడైన శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో రామగిరి దుర్గం పై విడిది చేసినట్లు స్థానికులు కథలు కథలుగా చెబుతారు దీంతో రామగిరి ఖిల్లా పర్యాటక కేంద్రంగానే కాక ఆధ్యాత్మిక కేంద్రంగానూ భాసిల్లుతోంది 200 రకాలకు పైగా వనమూలికలను కలిగి ఉన్న ఈ ఖిల్లా ఆయుర్వేద వైద్యానికి మూలకేంద్రంగా పేరొందింది. చారిత్రాత్మక నేపథ్యంతో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని తెలంగాణ ప్రాంతంలో విశిష్టమైన పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన రామగిరి మండలం రత్నపూర్ బేగంపేట పరిధిలోని రామగిరి ఖిల్లా విశేషాలు ఇవే...

చారిత్రక నేపథ్యం..

క్రీస్తుశకం ఒకటో శతాబ్దంలో రామగిరి కోటను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని గౌతమీపుత్ర శాతకర్ణి పులోమావి పాలించినట్లు పెద్దబొంకూర్, గుంజపడుగు గ్రామాల్లో పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటపడిన ఆధారాలు తెలుపుతున్నాయి. చంద్రగుప్తుడు, బిందుసారుడు, అశోకుడు దుర్గాన్ని అభివృద్ధి పరిచారని చరిత్ర చెబుతోంది క్రీస్తు శకం 1158 లో చాణక్య గుండ రాజును ఓడించి కాకతీయులు రామగిరి దుర్గాన్ని స్వాధీనపరచుకున్నారు. రామగిరి ఖిల్లాను ప్రతాపరుద్రుడు 1195 వరకు పాలించినట్లు ఓరుగల్లు మంత్ర కూటముల శాసనాలు తెలియపరుస్తున్నాయి. అనంతరం 1442 లో బహమనీ సుల్తానులు ఆక్రమించుకోగా.. వారి నుంచి రెడ్డి రాజులు స్వాధీనం చేసుకున్నట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అటు పిమ్మట 1595లో మొగలాయిల స్వాధీనంలోకి వెళ్ళింది. 1606 లో గోల్కొండ నవాబులు ఈ దుర్గాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. వారి నుండి మహమ్మదీయులు వశపరచుకుని నైజాం కాలం వరకు పాలించినట్లు చరిత్ర చెబుతోంది. అప్పట్లో రామగిరి కోటకు ఇరువైపులా 9 ఫిరంగులు 40 తోపులు ఉండేవి కాలక్రమంలో వాటి సంఖ్య కుదించుకుపోయింది. ప్రస్తుతం కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది ...

సంగీత నృత్య కళలకు ఆనవాలు ..

పౌరాణికంగా కూడా రామగిరి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది శ్రీరామచంద్రుడు వనవాసం సమయంలో ఇక్కడికి వచ్చి తపస్సు చేసి ఇక్కడ శివలింగం ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ కోటపైన సీతా సమేత శ్రీరాముడు హనుమాన్ విగ్రహాలతో పాటు నంది విగ్రహం కూడా ఉంది శ్రీరాముని విగ్రహం ఉన్నచోట సుమారు వెయ్యి మంది తలదాచుకునే అంత విశాల ప్రదేశం ఉండడం విశేషం. రాజుల పాలనలో రామగిరి ఖిల్లా పరిసర ప్రాంతానికి రామగిరి పట్టణం అనే పేరు వచ్చింది. చుట్టుపక్కల గ్రామాలన్నీ వాడలుగా ఉండేవని అంటారు. రాజుల ఆ స్థానంలో సంగీత నృత్య కళాకారులు ఉండే ప్రాంతాన్ని భోగం వాడ అనేవారట కాలక్రమేణా అది ఇది భోగంపేటగా మారింది.



శ్రావణ మాసంలో పర్యాటకుల సందడి..

వర్షాకాలంలో పచ్చదనం పరచుకోవడంతో శ్రావణ మాసంలో రామగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడితో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. రామగిరి దుర్గంపై ప్రకృతి అందచందాలను తిలకిస్తూ, పర్యాటకులు మైమరచిపోతారు. ఆయుర్వేద వైద్యులు ఈ ఖిల్లా పై విలువైన వనమూలికలను సేకరిస్తారు. తెలంగాణ ప్రాంతంలో ప్రాచీన కళాసంపదకు నిలయమైన రామగిరి ఖిల్లా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పాలకులు చెబుతున్న నేటికీ ఆచరణకు అమలు కాలేదు.

నాటి వాడలు నేడు పల్లె సీమలు ...

రాజుల పరిపాలనా కాలంలో వాడలుగా పిలువబడిన రామగిరి దుర్గం చుట్టుపక్కల ప్రాంతాలు నేడు పల్లె సీమలుగా మారాయి వాడల యొక్క విశిష్టతను పట్టి నేటికీ ఆ గ్రామాల పేర్లు అలాగే కొనసాగుతుండడం విశేషం రత్నాలు విక్రయించే వీధిని రత్నపూర్ మహ్మదీయుల కాలంలో బేగంలు నివాసం ఉండే ప్రాంతం నేడు బేగంపేటగా, పిలువబడుతోంది అదేవిధంగా పోతన పేరుతో ఉన్నవాడను పోతారం ,గా ఆయన తల్లి లక్కమాంబ పేరుతో ఉన్న ప్రాంతాన్ని లక్కారం అని నాగళ్ళు నిలిపే చోటును నాగపల్లి అని శుక్రవారం సంత జరిగే చోటు శుక్రవారం పేట, అని ఆదివారం సంత జరిగే చోటు ఆదివారంపేట, మైదాపిండి విస్సు రాళ్లు ఉండే చోటు మైదంబండ ,గుండరాజు పేరున గుండారం అనే పేర్లు వాడుకలోకి వచ్చినట్లు స్థానికులు చెబుతారు .

రామగిరి చరిత్ర వెలుగులోకి వచ్చిన విధం ..

రామగిరి చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి పలు రచయితలు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రామగిరి చరిత్రను పుస్తక రూపంలో లో ప్రచురించారు కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన యరబాటి బాబురావు, కమాన్పూర్ మండలానికి చెందిన మాధవరావు, బలరాం దాసులు రామగిరి మహత్యం పేరుతో ఓ గ్రంథాన్ని రాశారు. వీరి కంటే ముందు రామగిరి చరిత్రను వెలికితీసిన ఘనత ఆర్ బాల ప్రసాద్ కె దక్కుతుందంటారు.

ఖిల్లాకు వెళ్లాలంటే...

కరీంనగర్ నుంచి మంథని రహదారిలోని 58 కిలోమీటర్ల దూరంలో రామగిరి ఖిల్లా ఉంటుంది రామగిరి మండలం బేగంపేట్ల రోడ్డు నుండి బేగంపేట గ్రామంలోకి వెళ్లి రామగిరి ఖిల్లా కు చేరుకోవచ్చు అదేవిధంగా రత్నపూర్ గ్రామం నుంచి కూడా రామగిరి ఖిల్లా ప్రాంతానికి చేరవచ్చు శ్రావణమాసంలోని ప్రతి శని, సోమవారాల్లో ఖిల్లా పై ఉత్సవాలు జరుగుతుంటాయి ఈ నెల 15 నుండి సెప్టెంబర్ 12వ తేదీ వరకు శ్రావణమాసం ఉత్సవాలు జరుగుతాయి.







రూ.30 వేల లంచం..

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన గిరిదావర్
బీర్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు
భూమి రిజిస్ట్రేషన్ పనికి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణ

బీర్పూర్, ప్రభాతవార్త: బీర్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం నిర్వహించిన దాడి కలకలం రేపింది. ఓ బాధితురాలి నుంచి రూ.30 వేల లంచం తీసుకుంటుండగా గిరిదావర్ రాహుల్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు వెల్లడించారు. డీఎస్పీ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడి జరిగినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.సిరిపురం గ్రామానికి చెందిన ఓ మహిళ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పనిపై రెవెన్యూ కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. అయితే ఆ పని చేసేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో బాధితురాలు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిసింది. దీంతో ముందస్తు వ్యూహంలో భాగంగా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి నిర్వహించారు.బాధితురాలి నుంచి రూ.30 వేల నగదు తీసుకుంటున్న సమయంలో గిరిదావర్ రాహుల్‌ను అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కార్యాలయంలోని పలు విభాగాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.ఈ ఘటనతో బీర్పూర్ రెవెన్యూ కార్యాలయంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యాలయంలోని రికార్డులు, సంబంధిత వ్యవహారాలపై అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. దాడికి సంబంధించిన పూర్తి వివరాలను విచారణ అనంతరం అధికారికంగా వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో సప్తాహ ఉత్సవాలు ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం శ్రావణమాసం సందర్భంగా సప్తాహ ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి ఆలయంలో ఉదయం వాసు దేవ పుణ్యాహవాచనము, రక్షాబంధనం, రిత్విక్ వర్ణం, శ్రీ ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్ర అలంకరణ జరిపి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, సహస్ర నా మార్చనలు నిర్వహించారు, అంతేకాకుండా సాయంత్రం వేళ అమ్మవారికి కుంకుమార్చన, ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, శ్రీ స్వామివారి అనుబంధాలయం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సేవ కార్యక్రమాలను కూడా వైభవంగా నిర్వహించారు, కార్యక్రమంలో ఆలయానికి చెందిన అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు,

ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్ల
నూతన పెన్షన్ల కోసం ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.. దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల పంపిణీ పై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హులైన వర్గాలకు నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నూతన పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల మేర పెన్షన్లు ప్రభుత్వం అందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం అందుతున్న పెన్షన్లకు అదనంగా నూతన పెన్షన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హులైన వారందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు నుంచే పెన్షన్ పొందే అవకాశం కల్పిస్తున్నామని, దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన ప్రకారం పెన్షన్ అందిస్తామని మంత్రి తెలిపారు. నూతన పెన్షన్లతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.నూతన పెన్షన్లకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్కకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో కొత్త పెన్షన్ల కోసం అనేక మంది ప్రజలు తమకు విజ్ఞప్తులు చేశారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుతెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాభ్యాసంలోని యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే చోట నాణ్యమైన విద్యను అభ్యసించేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వెలుమ కార్పొరేషన్ చైర్పర్సన్ జువ్వాడ నరసింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కోరపెల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిసే విధంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బోనాల ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజుల వేషాలతో పాటు అమ్మవారి అలంకరణలతో బోనాల నెత్తిన పెట్టుకొని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దప్పెట రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకొని పెద్దలను గౌరవించడంతోపాటు ఆ పండగలను భవిష్యత్తులో అత్యంత ఘనంగా జరపాలనే ఉద్దేశంతో పాఠ్య పుస్తకాలతో సమానంగా సంస్కృతి గురించి కూడా బోధించడం జరుగుతుందని వెల్లడించారు.

దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట శివాలయం (బొమ్మలగుడి)లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మికుంట పేద ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దొడ్డ ఆంజనేయులు ఐఏఎస్ అక్క, బావ ఇల్లందుల శ్యామల-రమేష్ దంపతులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు, ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. సామాజిక సేవా కార్యక్రమంగా అన్నదానం నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాల పై రేవంత్ సర్కార్ మౌనం దేనికి...?

ఆకినపల్లి శిరీష

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రాష్ట్రంలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ తదితర ఉచిత పథకాలపై హైకోర్టులో విచారణ జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకుండా మౌనం వహించడంపై రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు ఆకినపల్లి శిరీష తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉచిత పథకాల అమలు పై కౌంటర్ దాఖలు చేయడానికి కోర్టు నెల రోజుల సమయం ఇచ్చినా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిరక్ష్యం వహిస్తోందని ఆమె విమర్శించారు. జూలై 8 నుంచి ఈ వ్యవహారంపై నాలుగుసార్లు విచారణ వాయిదా పడినా స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ పథకాలకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఇతర సంక్షేమ శాఖల మంత్రులు ప్రభుత్వ జాప్యంపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందుచూపుతో, ఇంటి పెద్దకొడుకులా పేదలకు, రైతులకు, మహిళలకు అండగా ఉండాలనే సంకల్పంతో ఆసరా, రైతుబంధు, దళితబంధు లాంటి ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చారని ఆమె గుర్తు చేశారు. రేపు ఆసరా పింఛన్లు, రైతుబంధు లాంటి కీలక పథకాలను నిలిపివేసినా ఈ ప్రభుత్వం ఇలాగే చోద్యం చూస్తూ కూర్చుంటుందా అని ఆమె నిలదీశారు. పేదలకు మేలు చేసే విషయంలో ఇంతలా నిరక్ష్యం వహిస్తున్న ఈ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని శిరీష పిలుపునిచ్చారు.

వోడితల ప్రణవ్ జన్మదినం సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఇంటి వద్ద హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా ముందుకు వెళ్తున్న నాయకుడు ప్రణవ్ బాబు అని రాజకీయంలో ఈ తరానికి క్లీన్ చిట్ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారనీ అన్నారు. రాజకీయంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ప్రజాధారణ పొంది ఈ ప్రాంత ఆశాకిరణంగా భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తున్న మంచి నాయకుడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి ఈ నెల ఆగస్టు 15 ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం పదవి లేకున్నా సేవ చేయడం కేవలం ప్రణవ్ బాబుకే సాధ్యమని, తాత వారసత్వాన్ని అందిపుచ్చుకొని తాతకి తగ్గ మనవడిగా రాజకీయంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడని, భవిష్యత్ లో ఈ ప్రాంతం నుండి ప్రజలకు సేవ చేసే భాగ్యం, భగవంతుడు ఇవ్వాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు ఆయన జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాట్లు చేస్తున్నట్టు యూత్ కాంగ్రెస్ నాయకులు బొడిగె శ్రీకాంత్ ఎండి సజ్జు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి ఎర్రం సతీష్ రెడ్డి పెద్ది కుమార్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి రామారావు జమ్మికుంటమున్సిపల్ కౌన్సిలర్లు చందా రాజు .కుదాడి తిరుపతి. మాచర్ల రాజు. ఒగ్గు రమేష్ . ఎగిత సుజాత అశోక్ . పాతకాల మోనిక అనిల్. యాట్లసునీత .అశోక్. మహిళా కాంగ్రెస్ నాయకులు తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి మాజీ కౌన్సిలర్ శ్రీహరి వార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్ ఆడెపు దేవరాజ్ రాజేష్ రాజకుమార్ ఏం సి డైరెక్టర్ సూర్య రాజేశ్వరరావు తిరుపతి రెడ్డి దేవస్థాన డైరెక్టర్ చిరంజీవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఎం.పి సంతోష్ రెడ్డి ఆత్మహత్య



మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూరు మండలంలోని వేగురుపల్లి గ్రామంలో మందల సంతోష్ రెడ్డి (55) అనే ఆర్ఎంపి ఆత్మహత్య చేసుకుని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆర్ఎంపి సంతోష్ రెడ్డి తన నివాసంలోనే గురువారం సాయంత్రం గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సంతోష్ రెడ్డి మృతిపై కారణాలు తెలియ రాలేదు. వేగురుపల్లి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి సంతోష్ రెడ్డి గత 20 ఏళ్లుగా గ్రామా ప్రజలకు ఆర్ఎంపీగా వైద్య సేవలు అందిస్తున్నాడు. మృతుడు సంతోష్ రెడ్డి కి ఒక్కగాను ఒక కూతురు ఉంది. ఆమె వివాహం నెల రోజుల క్రితమే ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించాడు. మృతుడు సంతోష్ రెడ్డి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలతో స్నేహభావంతో కలిసి ఉండేవాడని, ఆయన సేవలను ప్రజలు మరువలేరని అలాంటి మంచి వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం పట్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.

బాలవికాస,ఆదిత్య, అమృత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గాలి,నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం

1వ వార్డు కౌన్సిలర్ పోలు దివ్యబిక్షపతి



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; శరీరానికి అవసరమైనంత స్వచ్ఛమైన గాలిని పీల్చడం, తగినంత మంచినీరు తీసుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని ధర్మారం ఒకటో వార్డు కౌన్సిలర్ పోలు దివ్య-బిక్షపతి అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జమ్మికుంట ఆదిత్య-అమృత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో గురువారం జమ్మికుంట మండలం ధర్మారం గ్రామంలోని ఒకటో వార్డు పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి ఎంతో కీలకమైన గాలి, నీటి విషయంలో ప్రజలు నిరక్ష్యం వహించకూడదని సూచించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ప్రకారం వయసు, ఎత్తుకు అనుగుణంగా శరీర బరువు ఉండాలని తెలిపారు. అయితే, చాలామంది ఈ ప్రమాణాలకు అనుగుణంగా బరువు ఉండటం లేదని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడంతో పాటు అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గేందుకు, తక్కువ బరువు ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. నడక, వ్యాయామాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి మాట్లాడుతూ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ రిఫైన్డ్ నూనెల వినియోగాన్ని తగ్గించాలని, వేపుళ్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలను తక్కువగా ఉడికించి తీసుకోవడం ద్వారా పోషక విలువలను కాపాడుకోవచ్చని తెలిపారు. మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటిస్తే ప్రతి ఇల్లు ఒక ఆరోగ్యకేంద్రంగా మారుతుందని అన్నారు. ఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందలేని నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే సామాజిక బాధ్యతతో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు తమ ఆసుపత్రి వైద్య బృందం సంపూర్ణ సహకారం అందిస్తోందని ఆదిత్య-అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత ఎలుక దేవేందర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ఈ వైద్య సేవలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ కే. సుమలత, రెండో వార్డు కౌన్సిలర్ పోల్నేని వేణుగోపాలరావు, ఆదిత్య-అమృత ఆసుపత్రి పీఆర్ఓలు రఫీక్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, సంతోషిని, సుచిత్రతో పాటు వార్డు సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

జమ్మికుంటలో సిఐటీయూ ధర్నా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు గురువారం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ... ఎన్నో ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతులు చేస్తూ కాయకష్టం చేస్తున్న హమాలీలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల ఎనిమిది నెలలు గడుస్తున్నా, ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు ఇచ్చిన ఖివెల్ఫేర్ బోర్డుఖి ఏర్పాటు, సంక్షేమ పథకాల అమలు హామీలు ఇంకా నెరవేరలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హమాలీలకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వమే నేరుగా గుర్తింపు కార్డులు, ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 55 ఏళ్ల నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ. 6,000 పింఛను ఇవ్వాలని, ఇళ్లు లేని వారికి ప్రభుత్వమే 120 గజాల స్థలం కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు జక్కుల రమేష్ యాదవ్, రావుల ఓదేలు, కొండ్ర క్రాంతి, మారపల్లి కిరణ్, పుట్టపాక రాజేందర్, సంతోష్, సుమన్, శ్రీనివాస్, ప్రవీణ్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాటిక ప్రదర్శన

రామగిరి ప్రభాతవార్త



రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు గల సి.ఇ.ఆర్. క్లబ్ లో గురువారం సింగరేణి కాలరీస్ కంపెనీ, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జీవిత చరిత్ర, ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని ప్రతిబింబించేలా సంఘం శరణం గచ్చామిప్రత్యేక నాటిక ప్రదర్శన నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, నాటిక ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం నాటికను వీక్షి ంచిన జీ ఎం మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం, ఆయన ఆశయాలు, సమాజానికి అందించిన సేవలు, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని నాటిక రూపంలో కళాకారులు ఎంతో చక్కగా ప్రదర్శించారని అభినందించారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యతలపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు.నాటికలో అంబేద్కర్ గారి బాల్యం నుంచి ఆయన విద్యాభ్యాసం, ఎదుర్కొన్న సామాజిక వివక్ష, విద్య ద్వారా సాధించిన ఉన్నత స్థానం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్ర వంటి అంశాలను కళాకారులు భావోద్వేగభరితంగా ప్రదర్శించారు. నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు, సామాజిక సమానత్వం, రాజ్యాంగ స్ఫూర్తి పట్ల ఆలోచింపజేసింది.సింగరేణి సంస్థలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజల్లో కళా, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాటిక వంటి కళారూపాలు ప్రభావవంతమైన మాధ్యమాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీకాంత్, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎస్.సి, ఎస్.టి అసోసియేషన్ సభ్యులు బత్తుల శంకర్, ఆకునూరి బాల అంకూస్, కిషన్ నాయక్, సేవా సభ్యులు, అభ్యుదయ నిర్వాహకులు జగ్గారాజు తో పలువురు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కుటుంబ సభ్యులు, కళాభిమానులు పాల్గొని నాటికను ఆసక్తిగా వీక్షి ంచారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంకల్వచర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి గురువారం పరామర్శించారు. రామగిరి మండల బిజెపి ఉప అధ్యక్షులు ఇరుగురాల సంపత్ వాళ్ళ అత్తమ్మ మంథని యాదమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు కన్నూరి దేవయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారీ మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట రామగిరి మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు,మంథని టౌన్ ప్రెసిడెంట్ సబ్బని సంతోష్,కార్యదర్శి కొత్త కమలాకర్,



అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

ఏ ఎల్ పి జిఎం కొలిపాక నాగేశ్వరరావు



రామగిరి ప్రభాతవార్త అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఏ ఎల్ పి జి ఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు వారం అవయవ దానంపై అర్ జీ త్రి జనరల్ మేనేజర్ కార్యాలయం లో అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా హాజరైన ఏ ఎల్ పి జిఎం నాగేశ్వరావు మాట్లాడుతూ అవయదానం మహాదానమని, బ్రెయిన్‌డెత్ సంభవించిన సందర్భాల్లో కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ హితం కోసం అవయవ, దేహదానాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్న సదాశయ ఫౌండేషన్ సేవలను ప్రశంసించి, ఇంతకు ముందు తన సోదరి నెత్రాలను దానం చేసానని ఇప్పుడు తాను దీన్ని స్ఫూర్తి గా నేత్ర అవయవదానం కు ముందుకు వస్తున్నట్లు ప్రకటించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి నేత్ర అవయవ, దేహ దానాలపై అవగాహనా కల్పించారు. గౌరవ సలహాదారులు నూక రమేష్ అవయవ దానం కు ముందుకు వచ్చిన జనరల్ మేనేజర్ నాగేశ్వర్ రావు, జనరల్ అసిస్టెంట్ రాధ లను అభినందించి ఉద్యోగస్తులచే అవయవ దాన ప్రతిజ్ఞ చేయించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... మరణానంతరం మట్టిలో కలిసిపోయే అవయవాలను దానం చేయడం ద్వారా పలువురి ప్రాణాలను కాపాడవచ్చనితెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ జి త్రీ ఇన్చార్జి జిఎం ఎం. రామ్మోహన్ అధికార ప్రతినిధి బి, సుదర్శనం, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ శరణ్య, మారుతీ లు తో పాటు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘంలో ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి సంఘంలో రెడ్డి కిట్టీ పార్టీ మహిళల ఆధ్వర్యంలో బుధవారం గోరింటాకు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వరలక్షి ్మ, శోభారాణి, స్వప్న తదితరుల సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహిళలందరూ ఒకచోట చేరి సాంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, మహిళల మధ్య ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించేందుకే ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాటలు, ఆటలతో రెడ్డి సంఘం ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో రెడ్డి కిట్టీ పార్టీ సభ్యులు, పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

టైలరింగ్ నైపుణ్యానికి సీఎస్సీ సర్టిఫికెట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కుట్టుమిషన్ (టైలరింగ్) పనిలో అనుభవం ఉండి ఎలాంటి అధికారిక సర్టిఫికెట్ లేని మహిళలకు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ) ద్వారా కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు జిల్లా సీఎస్సీ సమన్వయకర్త జలంధర్ తెలిపారు. సీఎస్సీ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సుకు నమోదు చేసుకున్న మహిళలకు ఒకే రోజులో సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .టైలరింగ్‌లో నైపుణ్యం కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభకు అధికారిక గుర్తింపు పొందవచ్చన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రైవేటు ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు ఉపయోగపడుతుందని వివరించారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్న విలవిల

పెన్షన్లు రాక నిరీక్షి స్తున్న బలహీన వర్గాల ప్రజలు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి నెరవేర్చకపోవడం హాస్యస్పదమని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూనిరుపేద వర్గాల కు సామాజిక భద్రత కోసం ఆసరా పెన్షన్ రెండు వందలు ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తో కెసిఆర్ పదింతలు రూ. 2000 లకు పెంచారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పెన్షన్ 2000 నుండి 4000 చేస్తామని, ఆడబిడ్డలకు 2500 ఇస్తామని చెప్పి, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచి 32 మాసాలు గడుస్తున్న, పెన్షన్ మంజూరు పై నిరక్ష ్యం వహించారు.ఆగస్టు 15 నుండి 7 రకాల పెన్షన్ లో వృద్ధాప్య పెన్షన్, బీడి కార్మికుల పెన్షన్ చేర్చలేదు. ప్రాధాన్యత ఇవ్వాల్సిన వృద్ధాప్య పెన్షన్ పట్టించుకోలేదు.ఆడబిడ్డలకు 2500 పెన్షన్ మాటే లేదు.కేసీఆర్ ప్రత్యేకముగా బీడీ కార్మికులకు పీ ఎఫ్ చెల్లించిన 52 ఏళ్ల తర్వాత వస్తుంది. బీడీ కార్మికులకు తోడు నిలవాలని దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ బీడీ కార్మికులకు 2000 పెన్షన్ ఇచ్చారు.నిరుపేద వర్గాల కుటుంబాలకు అండగా నిలవాలని కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ 50000 నుండి 100000 అందించారు.కెసిఆర్ కళ్యాణ లక్ష్మి శాదిముబ్రాక్ కుల మతాలకు అతీతంగా అమలు చేశారు.కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్షీ ్మ కి అదనంగా తులం బంగారం ఇస్తామని, ఆడబిడ్డలకు 2500 ఇస్తామని ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించారు.రేవంత్ రెడ్డి వృద్ధుల పోషణ నిరక్ష ్యం చేస్తే శిక్షి ంచే విధము గా తల్లిదండ్రుల సంరక్షణ చట్టం చేశారు.చట్టాన్ని రూపొందించినా రేవంత్ రెడ్డి చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు..ప్రభుత్వం వృద్ధులను కన్నా బిడ్డల్ల మూసుకోవాల్సి ఉండగా వృద్ధుల సంక్షేమం విస్మరిస్తున్న రేవంత్వారెడ్డి కూడా శిక్షారులే..దశాబ్ద కాలంగా అమలు అవుతున్న పథకాన్ని అమలు చేయాలని కనీసం కౌంటర్ దాఖలు చేయకపోవడం ప్రభుత్వ నిరక్ష్యాన్లికి అద్దం పడుతోంది.కళ్యాణ లక్షి ్మ తో కెసిఆర్ ను ప్రతి ఇంట మేన మామ గా భావించారు.ఎవ్వరు ఊహించని విధంగా కేసీఆర్ కళ్యాణ లక్షి ్మ శాదిముబ్రాక్, బీడీ కార్మికుల పెన్షన్ పథకాలు అమలు చేశారు.హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు రేవంత్ రెడ్డి పని తీరుకు చెంప పెట్టు.. మహిళలు అంటే రేవంత్ రెడ్డి ఎంత వివక్ష యో తెలుస్తుంది.ముఖ్యమంత్రికి ఏ మాత్రం నైతికత ఉన్నా రాజీనామా చేయాలి..ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసును నీరు గార్చారు అని ఆరోపించారు. సమావేశంలోశీలం ప్రవీణ్ కుమార్, వోలమ్ మల్లేశం, గాజుల రాజేందర్, మున్నా, కళ్లేపల్లె దుర్గయ్య, కోరుకంటి రాము, తోట హరీష్, సతీష్ కుమార్, పల్లె రవి ,రాధా కిషన్, గంగా రెడ్డి, పొనగంటి మహేష్, రమేష్ బాబు, బర్కం మల్లేశం, నరేష్ గౌడ్, కచ్చు హరీష్, సాయి, మహేష్ గుండా మధు,మధు,అనిల్, రాజేందర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యను బలోపేతం చేయాలి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..జగిత్యాల జిల్లాలో ఇంటర్ విద్యను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి వై.రమేష్ బాబును తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 బాధ్యులు కోరారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబును గురువారం సంఘనాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని, పూలబోకేతో స్వాగతం పలికి సన్మానించారు. ఇంటర్ విద్యాభివృద్ధి లో తమవంతు సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 475 అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాల తిరుపతిరెడ్డి, అత్తినేని శ్రీనివాస్, రాష్ట్రకౌన్సిలర్లు కంకణాల శ్రీనివాస్, కేశవేణి శ్రీనివాస్, బుదారపు శ్రీహరి, కోశాధికారి సిహెచ్. జైపాల్ రెడ్డి, నాయకులు బి.భాస్కర్ , ఎం. సుమన్, ఎస్ .బాలకృష్ణారెడ్డి, కె. సంతోష్, ఎ.మహేష్, పి.శ్రీధర్ , జి. రచన, ఎస్.సునిత, వి.శిల్ప ,ఎం. శ్రీలత, జె.మాధవి, బి.దేవస్వరూప పాల్గొన్నారు.



పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

పీఆర్‌టీయూ-టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్‌రావు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పీఆర్‌సీని ప్రకటించాలని పీఆర్‌టీయూ-టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్‌రావు డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా పీఆర్‌సీ అమలు కాకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. గురువారం కొడిమ్యాల మండలంలోని వివిధ పాఠశాలల్లో పీఆర్‌టీయూ-టీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినిపెల్లి ఆనంద్‌రావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకుండా పీఆర్‌సీని ప్రకటించి అమలు చేయాలని కోరారు. పీఆర్‌సీ అమలులో జరుగుతున్న జాప్యం కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ హక్కులకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి పాల్గొనాలని కోరారు. పీఆర్‌సీ సాధన కోసం సంఘం చేపడుతున్న ఉద్యమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కొడిమ్యాల మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, రాష్ట్ర అసోసియేట్ యాక్టివిటీస్ రాజమల్లయ్య, కార్యవర్గ సభ్యులు సదయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో

ఘనంగా తిరంగా ర్యాలీ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబుతో కలిసి జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని నిర్వహించిన ర్యాలీ దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. 'భారతమాతకు జై', 'వందేమాతరం' నినాదాలతో జగిత్యాల పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువతతో పాటు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో వర్షాలు,విష జ్వరాల వల్ల బాధితులైన కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి,వారికి ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామానికి చెందిన సింగారపు రఘు ఇల్లు పూర్తిగా కూలిపోగా,ఎమ్మెల్యే స్వయంగా ఆ ఇంటిని పరిశీలించారు.బాధితునికి 1 లక్ష వరకు ప్రభుత్వ నష్టపరిహారం అందేలా రెవెన్యూ అధికారులతో మాట్లాడతానని తెలిపారు.అంతేకాకుండా,ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతన స్లాబ్ నిర్మాణం కోసం తక్షణమే 2 లక్షల ఆర్థిక సాయం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలో ఇటీవల వ్యాపించిన విష జ్వరాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన దండ్ల నరేష్ కుమార్తె హరిష్మిత,కాముని అర్జయ్య కుమారుడు వరుణ్ తేజ ల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.చిన్న వయసులోనే పిల్లలు మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గజంగి నందయ్య,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచ్ నక్క హరీష్,ఉప సర్పంచ్ మల్లేశం, నాయకులు ఆరే రవి,నాగిరెడ్డి గంగారెడ్డి,రంజిత్ రెడ్డి,మహేందర్,సుమన్,ఏఎంసీ డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

వార్డు సభ్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్



బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండల కేంద్రం లో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్డు ఎన్నో పనులు చేస్తున్నారు అని గుర్తించి గౌరవ వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నెహ్రూ నగర్‌లో ఎంపీ నిధులతో బోరు బావి ఏర్పాటు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:

కౌన్సిలర్ మేర్గు మంజుల శ్రీనివాస్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:సిరిసిల్ల పట్టణంలోని స్థానిక 18వ వార్డు అయిన నెహ్రూనగర్‌లో ఎదురవుతున్న నీటి ఎద్దడి నివారణకు కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చొరవతో ఎంపీ నిధులతో నూతనంగా బోరు కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక కౌన్సిలర్ మేర్గు మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డు ప్రజల మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకే ప్రత్యేకంగా ఎంపీ నిధులు మంజూరు చేయించి బోరు తవ్వకం చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వార్డు సమగ్ర అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దుమల శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, పట్టణ కార్యదర్శి సూరం వినయ్, సీనియర్ నాయకులు , రాజు, ఎర్రం విజయ్ కుమార్, ఇతర స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నేడే పీఏసీఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ఇల్లంతకుంట: ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనుంది.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సంఘం చైర్మన్‌గా ఊటుకూరి వెంకట రమణారెడ్డిని నియమించిన విషయం తెలిసిందే.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం పేర్కొంది.సంఘం ద్వారా రైతులకు అవసరమైన సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నూతన చైర్మన్ ఊటుకూరి వెంకట రమణారెడ్డి కోరారు.

పద్మశాలి యువజన పోరుకు ముహూర్తం ఖరారు

23న ఎన్నికలు, షెడ్యూల్ విడుదల



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:సిరిసిల్ల పట్టణ పద్మశాలి యువజన సంఘం ఎన్నికల షెడ్యూల్ను ఈరోజు ఎన్నికల అధికారి మామిడాల భూపతి మరియు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ గుండ్లపల్లి పూర్ణచందర్ ప్రకటించారు. ఈనెల 16 ఆదివారం నుండి 17 మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల స్వీకరణ మరియు అదే రోజు నామినేషన్ల పరిశీలన అనంతరం అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని తెలిపారు. 18 మంగళవారం రోజున నామినేషన్ ఉపసంహరణ అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు తుది జాబితా ప్రకటన మరియు గుర్తుల కేటాయింపు జరుగుతుందన్నారు. ఈనెల 23 ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎన్నికల జరుగుతుందని అనంతరం ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన ఉంటుందని వారు తెలిపారు. అధ్యక్ష స్థానానికి పోటీ చేసే వారికి 12 వేల నామినేషన్ ఫీ అలాగే ప్రధాన కార్యదర్శికి 10 వేలు, ఉపాధ్యక్షుడు ఒకటి మరియు రెండు స్థానాలకు అలాగే సహాయ కార్యదర్శి కోశాధికారి పదవులకు 8 వేల రూపాయలు, 39 వార్డు డైరెక్టర్ల స్థానాలకు ఒక్క స్థానానికి 3000 చొప్పున నామినేషన్ ఫీజు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటు ఎన్నికల ప్రక్రియ మొత్తం సిరిసిల్లలోని పద్మశాలి కళ్యాణ భవనంలో జరుగుతుందని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుడం శంకర్, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగెంట్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఒగ్గు వేణు, సహాయ కార్యదర్శి వాసం శివశంకర్, సాంస్కృతిక కార్యదర్శి వేముల ప్రకాష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడెపు రవీందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, గుండ్లపెల్లి శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతాం

సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్

ఇలంతకుంట: ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను నిలదీస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి సుదర్శన్ హెచ్చరించారు. మండలములోని పొత్తూర్ బ్రిడ్జ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు గురువారం ప్రజా చైతన్య ప్రచార పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచార పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చిందన్నారు.చలో ఢిల్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్, మల్లేశం,నాయకులు భూంపెల్లి భూమిరెడ్డి,కదురు మొండయ్య,పెండెల అధిత్య,గుంటి బక్కయ్య,గుంటి తిరుపతి,రాజయ్య, దొమ్మరి కనకయ్య, కోల వెంకటయ్య, గొట్లముక్కుల రాజయ్య,చిగుర్ల అనీల్,తోట్ల రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

15న జాతీయ జెండా ఆవిష్కరణ

ఉదయం 9 గంటలకు కార్యక్రమం

క్రైస్తవ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహణ

దేవుని సేవకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు

గోదావరిఖని,ప్రభాత వార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రైస్తవ పాస్టర్స్ ఫెలోషిప్ (సీపీఎఫ్) పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 15న ఉదయం 9 గంటలకు గోదావరిఖని విఠల్‌నగర్‌లోని 7బీ కాలనీలో ఉన్న జాయ్ అండ్ జాయిస్ మినిస్ట్రీస్ ప్రాంగణంలో కార్యక్రమం జరగనుంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి, జాతీయ సమైక్యత, సేవాభావాన్ని చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లాలోని పాస్టర్లు, దేవుని సేవకులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమానికి సీపీఎఫ్ అధ్యక్షుడు, పాస్టర్ రెవ. డాక్టర్ ఎం. ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి జి. థామస్ ఆహ్వానిస్తున్నారు. దేవుని సేవకులందరూ నిర్దిష్ట సమయానికి హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన

జిల్లా విద్యాశాఖ అధికారి కల్పన

మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ



గోదావరిఖని,ప్రభాత వార్త:....ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు అవసరమైన విద్యా సామగ్రిని అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి కల్పన పేర్కొన్నారు. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురకు గురువారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ.. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.అనంతరం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో చేపట్టిన '10 కోట్ల వ్యసనముక్తి మహా ఉద్యమం-వ్యసన రహిత భారతదేశం' కార్యక్రమంలో భాగంగా కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పదార్థాల జోలికి వెళ్లబోమని ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించి, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నిర్వాహకులు సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, సీనియర్ అధ్యాపకులు కుక్కడపూ శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, గ్రంథాలయాధికారి శంకరయ్య, బ్రహ్మకుమారీస్ పద్మ, కీర్తి, శారద, అరుణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

నగర ఆరోగ్య పరిరక్షణలో కీలక భూమిక

400 మంది కార్మికులకు ఏకరూప దుస్తులు

ఒక్కొక్కరికి రెండు జతలు, రెండు తువ్వాళ్లు

సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న పాలకవర్గం



గోదావరిఖని,ప్రభాత వార్త:నగర పరిశుభ్రతను కాపాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చేస్తున్న కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు కనిపించే పారిశుద్ధ్య పనుల వెనుక కార్మికుల శ్రమ ఎంతో ఉందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా విధులకు హాజరై చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి పనులు చేపడుతున్న కార్మికుల సేవలను అభినందించారు.పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి పాలకవర్గం ప్రాధాన్యం ఇస్తోందని మేయర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన ప్రయోజనాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజారోగ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న సుమారు 400 మంది రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ చేయనున్నట్లు మేయర్ తెలిపారు. ఒక్కొక్కరికి రెండు జతల దుస్తులతో పాటు రెండు తువ్వాళ్లు అందజేయనున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో కార్మికులకు ఈ దుస్తులు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.నగర పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్రను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మేయర్ అన్నారు. కార్మికుల సంక్షేమం, ప్రజారోగ్య పరిరక్షణకు సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అందిన కాడికి దోచేస్తే ఎలా..!

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన విభాగాలలో పెద్దఎత్తున అవినీతి పెరిగిపోయిందని, ఉన్నత పదవులలో ఉన్నవారిపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల, పౌరసరఫరాలు, మునిసిపల్‌శాఖలు అవినీతికి అడ్డాలుగా మారిపోయినాయని ఈ శాఖలలో పనిచేస్తున్న అధికారులు అందిన కాడికి దోచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ దాడులలో అవినీతి అధికారుల వద్ద కోట్లరూపాయల అవినీతి సొమ్ము బయటపడుతుందని అభిప్రాయపడినారు. పోలీస్‌శాఖలో నలుగురు డిఐజిస్థాయి అధికారులపై రాష్ట్ర డిజిపినే స్వయంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపైన పర్సంటేజీలు వసూలు చేస్తున్నారని, బినామీ కంపెనీల పేర్లతో కోట్ల రూపాయల విలువైన భూములను కేటాయింపు చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పాలకులు పారదర్శకంగా ఉండటంతోపాటు వివిధ కీలకమైన శాఖలలోని అధికారుల అవినీతిని నియంత్రణ చేయటానికి చర్యలు చేపట్టకపోతే విలువైన ప్రజాధనం దోపిడీకి గురికావుటమే కాకుండా రాష్ట్రంయొక్క పరువు ప్రతిష్టలు కూడా దిగజారుతాయి కాబట్టి పాలకులు జవాబుదారితనంతో పనిచేయకపోతే నిరాశ నిస్పృహలకు లోనైన యువత అవినీతిపై ఉద్యమిస్తారని హెచ్చరించారు.

పెద్దపల్లిలో కన్నులపండువగా 500 మీటర్ల భారీ తిరంగా ర్యాలీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలో 500 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాతో నిర్వహించిన తిరంగా ర్యాలీ అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన ఈ భారీ ప్రదర్శనకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరిత వాతావరణంలో ముందుకు సాగింది. ఖిహర్ ఘర్ తిరంగాఖి నినాదాలతో హోరెత్తించిన ఈ ప్రదర్శనలో స్థానిక విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారంతా చేతుల్లో మువ్వన్నెల జెండాలు పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ వీధుల గుండా ఉత్సాహంగా ముందుకు కదిలారు. పట్టణ వీధుల్లో 500 మీటర్ల పొడవైన భారీ తిరంగా జెండా కదిలి వస్తున్న అద్భుత దృశ్యం స్థానికులను, బాటసారులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహానీయులు, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతీ పౌరుడు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని పెంపొందించుకోవాలని, స్వాతంత్ర వేడుకల స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ఐక్యతను, సమగ్రతను చాటిచెప్పేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారంతా గౌరవప్రదంగా జాతీయ గీతాలాపన చేయడంతో ర్యాలీ విజయవంతంగా ముగిసింది.

ఆర్ట్స్ కళాశాలలో క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని..!

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వాహకులు సుదర్శన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి నాణ్యమైన ఆహారం, అల్పాహారం అందుబాటులో ఉండేలా క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారపదార్థాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుకారి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం నూతన క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండే ధరలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా క్యాంటీన్ నిర్వహణ కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సమన్వయంతో కృషిచేయాలి

– టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి జి.రవి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు, పరిశోధకులు సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్‌పీసీబీ) సభ్యకార్యదర్శి జి.రవి ఐఏఎస్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రెండురోజుల జాతీయసదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధి పర్యావరణ పరిరక్షణతో సమన్వయం కావాలని, వాయు, జల, భూకాలుష్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ఆచరణాత్మక పరిష్కారాలకు దోహదపడాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మాజీ సభ్యకార్యదర్శి డా.బి.సేన్‌గుప్తా మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు పటిష్ట పర్యవేక్షణ, నిబంధనల కఠిన అమలు అవసరమన్నారు. ఆచార్య పి.వెంకటేశ్వర్‌రావు సమగ్రపర్యావరణ అంచనాతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. సదస్సులో విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులు పాల్గొన్నారు.